neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 20 బుధవారం మే 2026 సంపుటి : 15 సంచిక :362 పేజీలు 12 వెల : 5/-

## పాలమూరు ప్రాజెక్టులపై బిఆర్ఎస్ మోసం

- 90శాతం పూర్తి చేశామని అబద్దాల ప్రచారం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యం అంతాఇంతా కాదు
- మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,మే19 ( ప్రజా క్రాంతి)



## ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యలు

- అరవింద్ కేజ్రీవాల్,సిసోడియాలకు కోర్టు ధిక్కరణ నోటీసులు

న్యూఢిల్లీ,మే19నీలగిరి వార్త,

ఢిల్లీ హైకోర్టు జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసులో అరవింద్ కేజీవ్రాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌కు ఢిల్లీ హైకోర్టు షాక్ ఇచ్చింది.

# ఆదేశం...

## యుద్ధప్రాతిపదికన పాలమూరు రంగారెడ్డి భూసేకరణ



### • ప్రజాప్రతినిధులతో ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్,మే19నీలగిరి వార్త,

పాలమూరు- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ పక్రియను దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయించాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం చెప్పారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి సీఎం కీలక సూచనలు చేశారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ...మిగతా 2 లో...

## దేశం భయంకరమైన ఆర్థిక సంక్షోభాన్ని చూడబోతోంది..

### - మోదీ విధానాలపై రాహుల్ గాంధీ ఫైర్

- మోదీ విదేశీ పర్యటనలపై విరుచుకుపడ్డ రాహుల్ గాంధీ
- దేశంపై పెద్ద ఆర్థిక తుపాను విరుచుకుపడుతుందని హెచ్చరిక
- ఆర్థిక సంక్షోభం సామాన్యులనే దెబ్బతీస్తుందని వ్యాఖ్య

నీలగిరి వార్త,


అదానీ, అంబానీలు, మోదీ ప్యాలెస్‌లో సురక్షితంగా ఉంటా రని విమర్శ దేశం ఆర్థిక సంక్షో భాన్ని ఎదు ర్కొంటున్న తరు ణంలో ప్రధాని నరేంద్ర మోదీ విదేశాల్లో పర్యటిస్తున్నారని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. సొంత నియోజకవర్గమైన రాయ్‌బ రేలీలో పర్యటించిన ఆయన చురు వా హనుమాన్ ఆలయాన్ని సందర్శి ంచిన సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

## మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండ

- మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ.262 కోట్లు విడుదల
- మన తీరంలో మనదే బోటు..మనదే వేట
- పొరుగు రాష్ట్రాల మత్స్యకారులకు స్థానం లేదు- సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టీకరణ

నెల్లూరు,మే19నీలగిరి వార్త,

మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుం దని సీఎం చంద్ర బాబు నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం తుమ్మల పెంటలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద రూ. 262 కోట్ల నిధులను సీఎం విడుదల చేశారు.



## తెలంగాణ కేబినేట్ భేటీ 23కు వాయిదా ?

- సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో నిర్ణయం- 23న యాదగిరిగుట్టలో నిర్వహించే యోచన- అధికారికంగా ప్రకటించడమే తరువాయి

హైదరాబాద్,మే19 నీలగిరి వార్త,

రాజధాని వెలుపల మరోమారు తెలంగాణ కేబినేట్ సమావేశం జరగనుందని సమాచారం. గతంలో మేడారంలో కేబినేట్ నిర్వహించిన సిఎం రేవంత్ రెడ్డి తాజాగా ఇప్పుడు యాదగిరిగుట్టలో కేబినేట్ నిర్వ హించేందుకు ఆదేశంచినట్లు తెలు స్తోంది. ఈ నెల 21 జరగాల్సిన కేబినేట్ సమావేశాన్ని 23న నిర్వహిం చాలని, అదికూడా యాదాద్రిలో నిర్వహించనున్నట్లు సమాచారం. ...మిగతా 2 లో...




## పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

- కెసిఆర్ హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతాం
- అధికారులతో సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్,మే19 నీలగిరి వార్త,

పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దేవాదుల, ఎస్ఎల్‌బీసీ, సీతారామ ప్రాజెక్టులతో సమాన ప్రాధాన్యం ఇస్తామని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి పనులు 90శాతం పూర్తి అయ్యాయన్నది అసత్యమని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. భూసేకరణ లేకుండానే ...మిగతా 2 లో...

## తెలంగాణలో శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ



- సుస్థిర పట్టణాభివృద్ధి, సర్క్యులర్ ఎకానమీ దిశగా చర్యలు
- పక్కాగా ఘన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమం
- బయో ఎరువులు, విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం
- స్వచ్ఛ భారత్ మిషన్ జాతీయ సమీక్ష సమావేశంలో భట్టి

న్యూఢిల్లీ,మే19 నీలగిరి వార్త,

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన తెలంగాణ విజన్-2047 లక్ష్యాలకు అనుగుణంగా భవిష్యత్ అవసరాలకు సరిపోయే విధంగా, సుస్థిరంగా, సమగ్రంగా, పర్యావరణహితంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.



## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...

### ఘాటుగా సమాధానం ఇచ్చిన విదేశాంగ శాఖ అధికారి

- ప్రధాని మోదీ నార్వే పర్యటనలో చెలరేగిన వివాదం
- ప్రశ్నలు పట్టించుకోకుండా వెళ్లారంటూ మోదీపై జర్నలిస్ట్ విమర్శ
- విదేశాంగ శాఖ బ్రీఫింగ్‌లో భారత ప్రజాస్వామ్యంపై జర్నలిస్ట్ ప్రశ్నలు
- 'కోర్టుకు వెళ్లండి' అంటూ ఘాటుగా బదులిచ్చిన భారత అధికారి
- సోషల్ మీడియాలో వైరల్ అయిన దౌత్యాధికారి సమాధానం

## ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాలుపడితే క్రిమినల్ కేసులు.ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి.మే 19, నీలగిరి వార్త,

ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు .జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లోని జానకిరామ్ రైస్ మిల్, చిట్యాల మండలం కైలాపూర్‌లోని లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికా రులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలిం చడం సరైన విధానం కాదని పేర్కొ న్నారు. ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలి పెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు. గత ఎనిమి దేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే



సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. జిల్లాలో 90 శాతం మక్కలు కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు. చిట్యాల మండలం తిరుమలాపూర్ లో మక్కలు రవాణా చేసేందుకు వెంటనే వాహనాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయి తనిఖీల్లో కాంటా పూర్తికాగానే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని ఇప్పటికే

# సంపాదకీయం

## దేశంలో రొయ్యల మార్కెటింగ్ పెంచాలి !

మనదేశంలో సరైన విధానాలు లేక పంటలు పండించిన రైతులు నానా యాతన పడుతున్నారు. సరైన మార్కెటింగ్ ఉండదు. సరైన రవాణా సౌకర్యం ఉండదు. సరైన వేదికలు ఉండవు. మదనపల్లి టమోటాలు పండించినా అవి ప్రజలకు చేరవు. నిజామాబాద్ పసుపు ప్రజలకు భారంగా మారింది. గుంటూరు, వరంగల్, ఖమ్మం మిర్చికి పేరొందినా ధర మా÷-తరం ప్రజలకు ఘాటెక్కిస్తుంది. వడ్లు, మక్కలు, శనగలు పండించినా వాటిని ప్రజలకు చేరువ చేసే యంత్రాంగం ఉండదు. దేశంలో ఏ మూల ఏం పండినా అది మారుమూల ప్రజలకు చేరవేసే సమర్థ వంతమైన మెకానిజం దేశంలో ఇంకా బలపడలేదు. అందుకే రైతులు తమ పండించిన పంటలను దేశంలో ఎక్కడైనా అమ్ముకునే వీలు కలగడం లేదు. వ్యాపారులు కూడా వాటిని కొనుగోలు చేసి, ప్రజలకు చేరవేయడం లేదు. మనదగ్గర మక్కలు పండితే ధరలు రావు. కానీ విదేశీ కంపెనీ కెల్లాగ్ వారు కార్న్ ఫ్లేక్స్ మాత్రం వందల్లో డబ్బులు పోసి పావుకిలో కొంటాం. అదే మన మక్కను వాల్యూ యాడెడ్ చేసి అమ్ముకో లేక పోతున్నాం. తాజాగా ఆక్వా రైతుల పరిస్థితి అదేవిధంగా ఉంది. విజినరీ చంద్రబాబు కేంద్రానికి లేఖ రాసి ఆక్వా రైతులను ఆదుకోవాలన్నారే తప్ప, అందుకు మార్గాలను మాత్రం అన్వేషించడం లేదు. సైనికులకు సరిహద్దుల్లో సరైన ఆహారం దొరకడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సైన్యం మెనూలో ఆక్వాను చేర్చాలని చంద్రబాబు కోరారు. ఇది మంచి ఆలోచనగానే గుర్తించాలి. అలాగే ప్రజలకు కూడా ఆక్వాను నేరుగా సరఫరా చేయగలగాలి. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిలో గణనీయ స్థాయిలో భాగస్వామ్యమవుతున్న చేపల, రొయ్యల రైతులకు ఆపన్నహస్తం అందించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖలు రాసి సరిపెడితే ఎలా అన్నది ఆలోచించాలి. తన పరిధిలోని సమస్యల పరిష్కారానికి కూడా చిత్తశుద్ధి చూపించట్లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ ఈ నిర్వాకం ఆక్వా రైతులను అధోగతి పట్టిస్తోంది. ట్రంప్ సుంకాలు, ధరల పతనం, వ్యాధులు, మేత రేట్ల మోత, పెట్రో ఛార్జీల పెంపు.. ఆక్వా రైతును ఒకదాని వెంట మరొక సమస్య చుట్టుముట్టి గుక్కతిప్పుకోనీయడంలేదు. మరోవైపు రూ.వేల కోట్ల విదేశీ మారకద్రవ్యం, పన్ను ఆదాయాలను తమ బొక్కసంలో వేసుకుంటున్న కేంద్ర ప్రభుత్వానికి, ఇబ్బందులతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు ఆదుకోడానికి అస్సలు చేతులు రావట్లేదు. ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే బాదిన సుంకాలతో మొట్టమొదట నష్టపోయింది రొయ్య రైతులు. మన రొయ్యలపై అమెరికా 60 శాతం వరకు దిగుమతి సుకం బాదింది. ఇక్కడ ధరలు 20-30 శాతం పడిపోయాయి. అమెరికా సుంకాల ప్రభావం మన రాష్ట్రం నుంచి ఏటా జరుగుతున్న రూ.25 వేల కోట్ల విలువైన ఆక్వా ఎగుమతులపై పడింది. సుంకాలు తగ్గించేలా మోడీ ప్రభుత్వం ట్రంప్‌తో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని రైతులు ఆందోళనలు చేపట్టినా ఫలితం కానరాలేదు. ఆక్వా రైతులను ఆదుకోవడానికి ఎపిలో కూటమి ప్రభుత్వం కూడా పెద్దగా పట్టుపట్టడం లేదు. ఒకటికి రెండు సార్లు లేఖలు రాయడం తప్ప టిడిపి ప్రభుత్వం చేసిందేమీ లేదు. అంతలోనే ఫీడ్ కంపెనీలు ఇష్టానుసారం ఏకపక్షంగా ధరలు పెంచేందుకు తెగబడగా రైతాంగం నుంచి తీవ్ర నిరసనలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం రంగంలోకి దిగి తాత్కాలికంగా ఆపించింది. ఫిబ్రవరిలో ఒకసారి ఫీడ్ ధరలను కిలోపై రూ.4 పెంచాయి. కేంద్రం కొన్ని రకాల పన్నులు తగ్గించిన సందర్భంలో కంపెనీలు నామమాత్రంగా ధరలు తగ్గించి, కొన్ని రోజులకే పెంచాయి. తిరిగి కిలోపై రూ.10 వరకు పెంచుతున్నట్లు ప్రకటించి వెనక్కి తగ్గాయి. ఎపి ఆక్వా డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం ప్రకారం ఫీడ్ ధరలను కంపెనీలు తమకు తాము పెంచడానికి వీల్లేదు. ప్రభుత్వం సమక్షంలో రైతులు, కంపెనీల మధ్య సంప్రదింపులతో జరగాలి. వరి, ఆహార ధాన్యాల కంటే చేపలు, రొయ్యల సాగుతో అధిక ఆదాయం వస్తుందని ఊదరగొట్టాయి. దాంతో రొయ్యల సాగు 4.7 లక్షల ఎకరాలకు విస్తరించింది. అనధికారిక సాగు ఇంకా ఎక్కువే ఉంటుంది. ఆక్వా సాగు రోజు రోజుకూ కాస్ట్లీ అయింది. రైతులు ఆ వైపు మళ్లడంతో గాలివాటుగానూ తయిటి ధరల పెంపు రైతులను బెంబేలెత్తిస్తున్నాయి. కూటమి సర్కార్ తాము ఫీడ్ ధరలు తగ్గించామని, యూనిట్ విద్యుత్‌ను రూ.1.50కే ఇస్తున్నామంటోంది. పెరిగిన ఫీడ్ ధరలతో పోల్చితే ప్రభుత్వం తగ్గించింది చాలా తక్కువ. విద్యుత్ సబ్సిడీకి సైతం పలు ఆంక్షలు అమలవుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలోని ఫీడ్ ఛార్జీలు సహా ఇతర సమస్యలను పరిష్కరించి ఆక్వారైతులను, ఆ రంగంపై ఆధారపడ్డ లక్షలాది మందిని ఆదుకోవాల్సి ఉంది. అమెరికా ఆంక్షల నేపథ్యంలో ఇప్పుడు దేశీయంగా వీటిని ప్రజలకు చేరువ చేయాలి. 140 కోట్లకు పైగా ఉన్న మన దేశ ప్రజలకు సమతుల్య ఆహారం అవసరం. ఇందులో చేపలు, రొయ్యలు కూడా చేర్చాలి. అందుకు ప్రభుత్వాలు కార్యాచరణ చేయాలి. ప్రజల ఆహారం లో మన పంటలు చేరేలా ప్రణాళికలు సిద్దం చేస్తే, ఏ పంటయినా అమ్ముడు పోతుంది. మనదేశంలోని అన్ని పట్టణాలకు రొయ్యలు చేరేలా చేయాలి. అలా చేయకుండా ఎన్ని ప్రకటనలు గుప్పించినా లాభం లేదు. ఇప్పటికీ హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు సక్రమంగా రొయ్యలు చేరడం లేదు. ఇలాంటి సంక్షోభాలు ఎదుర్కోవాల్సిందే.

# తెలంగాణలో శాస్త్రీయంగా వ్యర్థాల నిర్వహణ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధి విధానాన్ని అనుసరిస్తోందని, ఇందులో కోర్ అర్బన్ రీజియన్, పెరి అర్బన్ రీజియన్, రూరల్ అగ్రికల్చరల్ రీజియన్‌ల సమతుల్య అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. ఘన వ్యర్థాల నిర్వహణ అనేది ఇకపై కేవలం చెత్త సేకరణకు పరిమితం కాదని, అది వాతావరణ మార్పులకు ప్రతిస్పందన, పర్యావరణ సుస్థిరత, సర్క్యులర్ ఎకానమీ, ఉపాధి కల్పన, ఆర్థిక ఉత్పాదకతలతో నేరుగా అనుసంధానమై ఉందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పట్టణ పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మంగళవారం కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ అధ్యక్షతన ప్రారంభమైన రెండు రోజుల 'స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ 2.0' జాతీయ సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్రం తరపున ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు హాజరయ్యారు. మొదటి రోజు సమావేశంలో దేశంలోని పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్, పాత చెత్త కుప్పల తొలగింపు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, పీపీపీ విధానాలు, కొత్త ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. రాష్ట్రాలు, నగరాలు అమలు చేస్తున్న అనుభవాలు, ఉత్తమ విధానాలను పరస్పరం పంచుకోవడంపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ విధానాలు, సుస్థిర పట్టణాభివృద్ధి చర్యలు, స్వచ్ఛత కార్యక్రమాలు, సర్క్యులర్ ఎకానమీ దిశగా చేపడుతున్న కార్యక్రమాలను ఉప ముఖ్యమంత్రి సమావేశంలో వివరించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిన ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు-2026 దేశంలో వ్యర్థాల నిర్వహణ వ్యవస్థలో కీలక మార్పుకు దారితీస్తున్నాయని తెలిపారు. కొత్త నిబంధనలు సంప్రదాయ చెత్త సేకరణ, డంపింగ్ విధానాలకే పరిమితం కాకుండా, 4-వే సోర్స్ సెగ్రిగేషన్, వికేంద్రీకృత వ్యర్థాల ప్రాసెసింగ్, పాత డంప్‌యార్డుల శాస్త్రీయ శుద్ధి, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి, సాంకేతిక ఆధారిత పర్యవేక్షణ, సర్క్యులర్ ఎకానమీ, వార్డు స్థాయి బాధ్యత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా నిబంధనలు అమలులోకి రాకముందే పలు చర్యలు ప్రారంభించిందని వివరించారు. రాష్ట్రంలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో దాదాపు 9,596 ఎలక్ట్రిక్ స్వచ్ఛ ఆటో టిప్పర్లను ప్రవేశపెట్టే పక్రియను తెలంగాణ ప్రభుత్వం చేపడుతోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఈ వాహనాల ద్వారా మున్సిపల్ కార్యకలాపాల్లో కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో పాటు, శుభ్రమైన రవాణా విధానానికి మార్గం సుగమం అవుతుందని అన్నారు. వీటిని 4-వే సోర్స్ సెగ్రిగేషన్‌కు అనుగుణంగా విభజిత చెత్త నిల్వ స్థలాలతో రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఖీఖీ కోడ్ ఆధారిత పర్యవేక్షణ ద్వారా ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం వికేంద్రీకృత, పంపిణీ ఆధారిత వ్యర్థాల ప్రాసెసింగ్ వ్యవస్థలకు ప్రాధాన్యం ఇస్తోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తడి చెత్తను ఉత్పత్తి అయిన ప్రాంతాల సమీపంలోనే ప్రాసెస్ చేయడం, పొడి చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి రీసైక్లింగ్ మరియు సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థల్లోకి తీసుకురావడం, ల్యాండ్‌ఫిల్ ప్రాంతాలకు కనిష్ట వ్యర్థాలు మాత్రమే చేరేలా చేయడం ప్రభుత్వ విధానమని వివరించారు.

## పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

మంగళవారం సచివాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు. పాలమూరుకు కేసీఆర్ హయాంలో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దుతామని చెప్పుకొచ్చారు. జూరాల ప్రాజెక్టులో పూడిక తొలగించి నిల్వ సామర్థ్యం పెంచుతున్నట్లు తెలిపారు. జూరాల అభివృద్ధికి ప్రతిపాదనలు చేశామని వివరించారు. వర్షాకాలానికి ముందే చెరువుల్లో పూడికతీత పనులు చేపడతామని స్పష్టం చేశారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేస్తామని తెలిపారు. 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 1226 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెలిపారు. 15 రోజుల్లో మరోసారి ప్రగతి సమీక్ష నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. ఆయా ప్రాజెక్టుల పురోగతిపై సమగ్ర నివేదికలు ఇవ్వాలని అధికారులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు.

## ఢిల్లీ హైకోర్టు జడ్జి జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి

ముగ్గురికీ కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. జస్టిస్ స్వర్ణకాంత శర్మపై వ్యాఖ్యల కేసుపై జస్టిస్ నవీన్ చావ్లా, జస్టిస్ రవీందర్ దుడేజాలతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్‌లకు ధర్మాసనం కోర్టు ధిక్కార నోటీసులు జారీ చేసింది. వీరంతా నాలుగు వారాల లోపు సమాధానాన్ని దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదా వేసింది.ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసును విచారిస్తున్న జస్టిస్ స్వర్ణకాంత శర్మను ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, వారి మద్దతుదారులు టా÷-గ్గ÷ట్ చేశారు. సోషల్ మీడియాలో కొన్ని పోస్టులు, వీడియోలు పెట్టారు. ఓ విద్యాసంస్థలో జస్టిస్ స్వర్ణకాంత శర్మ మాట్లాడిన పాత వీడియోను ఎడిట్ చేసి, ఆమె ఓ రాజకీయ పార్టీకి అనుకూలంగా మాట్లాడుతున్నట్లుగా తప్పుగా ప్రచారం చేశారు. మె ఈ కేసును నిష్పక్షపాతంగా విచారించలేరని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఆ ప్రచారంపై జస్టిస్ స్వర్ణకాంత శర్మ ఫైర్ అయ్యారు. తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం సాగించారనే ఆరోపణలపై గురువారం స్వచ్ఛందంగా కోర్టు ధిక్కరణ చర్యలను ప్రారంభించారు. అదే సమయంలో ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్టు ప్రకటించారు.

## తెలంగాణ కేబినేట్ భేటీ 23కు వాయిదా ?

మొదటిపేజీ తరువాయి

21 నుంచి సరస్వతీ అంత్య పుష్కరాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ రాజకీయాలు, పాలనా నిర్ణయాల్లో ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్వహణ అత్యంత ఆసక్తికరంగా మారింది. ముందుగా అనుకున్న షెడ్యూల్ ప్రకారం కాకుండా, కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేసే యోచనలో రేవంత్‌రెడ్డి సర్కార్ ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రధాన కారణం ప్రముఖ పుణ్యక్షేత్రమైన బాసరలో ప్రారంభం కానున్న 'సరస్వతి భావిస్తున్నట్లు సమాచారం. 'బాసర సరస్వతి అంత్య పుష్కరాలు' ఈ నెల 21వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నది తీరాన వెలసిన బాసర క్షేత్రంలో జరిగే ఈ అంత్య పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేస్తోంది. ఈ చరిత్రాత్మక వేడుకకు రాష్ట్ర మంత్రివర్గంలోని మెజార్టీ మంత్రులు హాజరు కానున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటం, పుష్కరాల పనులను పర్యవేక్షించడం మంత్రులకు విధిగా మారింది. మంత్రులంతా పుష్కరాల పనుల్లో, అధికారిక పర్యటనల్లో నిమగ్నమవ్వడం, బాసరకు వెళ్లనుండటంతో.. అదే రోజు నిర్వహించాలనుకున్న కేబినెట్ సమావేశాన్ని వాయిదా వేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దీంతో ఈ నెల 23వ తేదీన ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట లో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి యోచిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లోని సచివాలయానికే పరిమితం కాకుండా, ప్రజలకు, పుణ్యక్షేత్రాలకు దగ్గరగా పాలనను తీసుకెళ్లాలనే ఆలోచనలో భాగంగానే ఈ వ్యూహాన్ని రచిస్తున్నారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి కొలువై ఉన్న ఈ పవిత్ర క్షేత్రంలో కేబినెట్ భేటీ నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక, రాజకీయ సందేశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లవచ్చని సీఎం భావిస్తున్నారు. గతంలో ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర అయిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలిసి మేడారంలో కేబినెట్ సమావేశాన్ని నిర్వహించారు.



## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి


ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ పెన్షనర్లకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా ఎంపాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసింది. ఈ కొత్త హెల్త్ స్కీమ్ అమల్లో భాగంగా రాష్ట్ర ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అన్ని ప్రభుత్వ శాఖలకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకం ద్వారా ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు వైద్య భద్రత కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యంగా తెలుస్తోంది. ఉద్యోగుల ఆరోగ్య సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక ట్రస్ట్ ఏర్పాటు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల పూర్తి సమాచారాన్ని సేకరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించింది. ఫైనాన్స్ శాఖ సూచనల ప్రకారం ప్రతి ఉద్యోగి, పెన్షనర్ తమ కుటుంబ సభ్యుల వివరాలతో సహా పూర్తి డేటాను తప్పనిసరిగా సమర్పించాలి. భార్య, భర్త, పిల్లలు, ఆధారపడిన కుటుంబ సభ్యుల వివరాలు కూడా నమోదు చేయాలని స్పష్టం చేసింది. ఈ సమాచారం భవిష్యత్తులో ఆరోగ్య సేవలు, క్యాష్‌లెస్ చికిత్స వంటి ప్రయోజనాల అమలుకు ఉపయోగ పడనుంది. అన్ని శాఖల అధికారులు ఉద్యోగుల వివరాలను పోర్టల్‌లో మే 31వ తేదీలోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిర్ణీత గడువులోపు సమాచారం నమోదు చేయని పక్షంలో భవిష్యత్తులో ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతోనే ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న వైద్య పథకాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కొత్త విధానాన్ని రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త హెల్త్ స్కీమ్‌తో ఉద్యోగులు, పెన్షనర్లు అత్యవసర వైద్య సేవలను సులభంగా పొందుతారని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు కూడా ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాయి. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

## వీలైనంత త్వరగా సేకరణ జరగాలని ఆదేశం

మొదటిపేజీ తరువాయి

ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ భేటీలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘా రెడ్డి, రాకేశ్ రెడ్డి, వంశీకృష్ణ, వీర్లపల్లి శంకరయ్య, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పాల్గొన్నారు.

## మోదీ తీరుపై నార్వే జర్నలిస్టు అసంతృప్తి...



పధాని నరేంద్ర మోదీ నార్వే పర్యటనలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. భారత ప్రజాస్వామ్యం, మీడియా స్వేచ్ఛపై ప్రశ్నలు లేవనెత్తిన ఓ నార్వేజియన్ జర్నలిస్టుకు, భారత విదేశాంగ శాఖ అధికారి ఘాటుగా సమాధానమిచ్చారు. 'ఏమైనా సమస్యలుంటే కోర్టుకు వెళ్లండి' అంటూ ఆయన ఇచ్చిన జవాబు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఐరోపా పర్యటనలో భాగంగా ఓస్లోలో ప్రధాని మోదీ, నార్వే ప్రధాని జోనాస్ గార్ స్టోర్‌తో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నార్వే ప్రధాని ప్రశ్నలకు సమాధానమిచ్చినా, మోదీ మాత్రం ప్రశ్నలను పట్టించుకోకుండా వెళ్లిపోయారు. దీని¯ భారత ప్రజాస్వామ్యం, మానవ హక్కులు, పత్రికా స్వేచ్ఛ వంటి అంశాలపై ఆమె ప్రశ్నలు సంధించారు. దీంతో ఆమెకు, విదేశాంగ శాఖ కార్యదర్శి (వెస్ట్) సిబి జార్జ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.సిబి జార్జ్ తన సమాధానంలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బలంగా సమర్థించారు. భారత రాజ్యాంగం పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించిందని, న్యాయం కోసం ఆర్టికల్ 32, 226 కింద కోర్టులకు వెళ్లే స్వేచ్ఛ ఉందని స్పష్టం చేశారు. కొంతమంది విదేశీ విమర్శకులు "అజ్ఞాన ఎన్జీవోలు" ఇచ్చే నివేదికలపై ఆధారపడి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఏవైనా సమస్యలుంటే కోర్టును ఆశ్రయించాలని ఆమెకు సూచించారు.జర్నలిస్ట్ పదేపదే అడ్డుతగలడంతో సిబి జార్జ్ కాస్త అసహనానికి గురయ్యారు. ఈ సంభాషణకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కాగా, భారత దౌత్యాధికారి ఇచ్చిన బలమైన సమాధానంపై పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి వేడుకలు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఈదేశప్రజలకు అంకితం సిపిఎం పార్టీమండలకార్యదర్శి

కామ్రేడ్ బుర్రి శ్రీరాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 19**

మునగాల:పిడిత ప్రజల ప్రియతమ నేత తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన మహోన్నత నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ మండలకార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు.మంగళవారం మునగాల మండల కేంద్రంలో సీపీఎం పార్టీ కార్యాలయం సుందరయ్య భవనంలోని సిపిఎం పార్టీ మండలకమిటీఆధ్వర్యంలో సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటి కి భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానాయకుడని, తెలంగాణ సాయుధ రైకంగ పోరాట రథసారథి. మచ్చలేని మహా నాయకుడు సుందర రామ్ రెడ్డి అయిన తన పేరు ను



సుందరయ్యగా మార్చుకుని అందరికీ ఆదర్శ ప్రాయుడుగా నిలిచిన మహానేత. ఆయన ప్రజా జీవితం కార్మిక వ్యవసాయ కార్మిక సంఘంతో మొద లై రైతాంగ పోరాటంతో పెన వేసుకున్నది. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలిచిందన్నారు,ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చందా చంద్రయ్య,సిపిఎం పార్టీజిల్లా కమిటీసభ్యులు షేక్ సైదా, బచ్చలకూర స్వరాజ్యం,మండల కమిటీసభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి,మండవ వెంకటాద్రి, బోళ్ల కృష్ణారెడ్డి, నందిగామ సైదులు, సరికొండ నాగరాజు, గడ్డం వినోద్, నెమ్మాది మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదోడికి అన్యాయం జరిగితే ఊరుకోం ఆధారాలతో బయటపెడతాం

## - టీఆర్పీ నేత వట్టే జానయ్య యాదవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సూర్యాపేటలో పేదల భూములు, ఇళ్ల నిర్మాణాల విషయంలో జరుగుతున్న అన్యాయాలను సహించబోమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ హెచ్చరించారు. మంగళవారం సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలు, అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో నల్లు ఉమా జ్యోతి రెడ్డి, నల్లు చిత్రరంజన్ రెడ్డి పై కేసు నమోదైనప్పటికీ ఇప్పటివరకు సరైన చర్యలు తీసుకోలేదన్నారు. జగదీశ్వర్ రెడ్డి ప్రోత్సాహంతో అక్రమాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. చట్టబద్ధంగా అనుమతులు తీసుకుని నిర్మాణ పనులు చేపడుతున్న బడుగు బలహీన వర్గాల ప్రజలను కొందరు కావాలనే ఇబ్బందులకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. నిర్మాణ పనులకు ఉపయోగిస్తున్న ఇనుప సామగ్రి, రాడ్లు వంచే యంత్రాలను మున్సిపల్ సిబ్బంది బలవంతంగా తీసుకెళ్లారని ఆరోపించారు. లక్షల రూపాయల విలువైన సామగ్రిని స్వాధీనం చేసుకోవడం అన్యాయమన్నారు. సివిల్‌కు సంబంధించిన వ్యవహారాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని అన్నారు. చట్టపరమైన అంశాల్లో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. అధికారులు పూర్తిస్థాయి విచారణ చేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించిన ఆయన, పేద ప్రజలు కష్టపడి నిర్మించుకుంటున్న ఇళ్లపై పరోక్షంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, అవసరమైతే అన్ని పత్రాలతో ప్రజల ముందుకు వస్తామని స్పష్టం చేశారు. భూవివాదంలో సంబంధం ఉన్న వారందరిపై సమగ్ర విచారణ జరిపి తప్పు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వట్టే జానయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, టౌన్ అధ్యక్షుడు కుంభం నాగరాజు, బొల్లే సైదులు, కుంభం వెంకన్న యాదవ్, మధు, చాప్లా, రాగం లింగయ్య, చింత సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల కోసం నిరంతరం కృషి చేసే అతిపెద్ద సంఘం టీయూడబ్ల్యూజే ఐజేయు

టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ బంటు

**నీలగిరి వార్త, సూర్యాపేట**

జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసే దేశంలోనే అతిపెద్ద జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే ఐజేయు సంఘం అని టీయూడబ్ల్యూజే ఐజేయు సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు డాక్టర్ కృష్ణ బంటు అన్నారు. గత వారం రోజులుగా ఐ జే యు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో కొనసాగుతున్న సూర్యాపేట జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో దిశ పత్రిక జర్నలిస్ట్ తండ నాగేందర్, ఇండియన్ క్రానికల్ జర్నలిస్టులు గుంటూరు సంతోష్ చక్రవర్తి, బత్తుల సరిత, అన్వేషనేత్రం జర్నలిస్టు దుర్గం బాలు తదితరులకు సభ్యత్వం అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గుర్తింపు ఉన్న జర్నలిస్టు సంఘాలు ఏవో, గుర్తింపు లేని జర్నలిస్టు సంఘాలు ఏవో జర్నలిస్టులు జాగ్రత్త వహించి జర్నలిస్టుల కోసం వాస్తవంగా పనిచేసే అతిపెద్ద సంఘం అయిన టీయూడబ్ల్యూజే ఐజేయు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశంలో 90% మంది జర్నలిస్టులకు టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రాతినిధ్యం వహిస్తుందని వివరించారు. తమదే అసలైన జర్నలిస్టు సంఘమని, తమదే గొప్ప సంఘమని కొన్ని గుర్తింపు లేని జర్నలిస్టు యూనియన్లు ప్రచారం



చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మెజారిటీ మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు టి యు డబ్ల్యూ జే ఐ జేయు సంఘానికి చెందినవారే అని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడిటేషన్ లు అందజేయడానికి దృఢచిత్తంతో, చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని వివరించారు. ఎంతో బాధ్యతాయుతంగా, నమ్మకంగా జర్నలిస్టుల పక్షాన నిలబడ్డ తమ యూనియన్ పై కొన్ని యూనియన్ల వారు అర్థరహిత విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏ యూనియన్ లో ఉంటే తమకు తగిన గుర్తింపు, భద్రత ఉంటుందో జర్నలిస్టులు విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకొని టీయూడబ్ల్యూజే ఐజేయులో సభ్యులుగా చేరాలని డాక్టర్ కృష్ణ బంటు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు నాయకులు గుడిపూడి రామకృష్ణ, సుంకర పోయిన వెంకటయ్య, ఉయ్యాల నరసయ్య, కందుల నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలి : జడ్పీ సీఈఓ శిరీష.


**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి శిరీష తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయలతో నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ షెడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఆమె వెంట జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి మహాలక్ష్మి,ఎంపీడీవో మాల్సూర్ నాయక్,ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఇ లావణ్య,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,గుండు మహేందర్ ప్రసాద్ ఉన్నారు.




# దేవరకొండలో 'ఓ తండ్రి కథ' చిత్ర ప్రదర్శన: యువతకు కనువిప్పు కలిగించే సందేశాత్మక చిత్రం!



క్షణికావేశ నిర్ణయాలతో కుటుంబాల్లో తీరని క్షోభ.. కళ్లకు కట్టినట్లు చూపించిన 'ఓ తండ్రి కథ'

రొటీన్ చిత్రాలకు భిన్నంగా ఁండ్రీకూతుళ్ల బంధం: నిర్మాత, నటుడు లెంకల సాగర్ రెడ్డి

**దేవరకొండ నీలగిరి వార్త**

కన్నబిడ్డలను అల్లారుముద్దుగా పెంచి, వారి కలలను నిజం చేయడం కోసం తల్లిదండ్రులు పడే తపనను, నేటి యువత క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాల వల్ల కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను కళ్లకు కట్టినట్లు చూపించిన సందేశాత్మక చిత్రం 'ఓ తండ్రి కథ' అని చిత్ర నిర్మాత, ప్రధాన నటుడు లెంకల సాగర్ రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక మనోజ్ థియేటర్లో ఈ చిత్రాన్ని ప్రదర్శించారు.?అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్మాత సాగర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రస్తుతం వస్తున్న రొటీన్ చిత్రాలకు భిన్నంగా తండ్రీకూతుళ్ల బంధం, నేటి సమాజంలో యువత ప్రవర్తన ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు చెప్పారు. తాను గతంలో అశోక్ రెడ్డి, గులాబీమేడ, శ్రీరంగనాయక, షూటర్ వంటి చిత్రాలను నిర్మించానని, ఈ చిత్రంలో నిర్మాతగా వ్యవహరిస్తూనే తండ్రి పాత్రలో నటించానని తెలిపారు. నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం మక్కపల్లి గ్రామానికి చెందిన తనకు చిన్నతనం నుంచే నాటకాలపై, కళలపై ఉన్న ఆసక్తితో చిత్ర సీమలోకి అడుగుపెట్టానని వివరించారు. చిన్న చిత్రాలను థియేటర్లలో విడుదల చేసుకోవడానికి ప్రభుత్వం తగిన ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు. త్వరలోనే 'ఇంద్రపతి', 'టెంపర్ కృష్ణ', 'ప్రేమిస్తే చావైనా' వంటి మరికొన్ని చిత్రాలను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు.

**యువతకు కనువిప్పు కలిగించే చిత్రం:**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ మున్సిపల్ చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఎల్ఐసీ ఏజెంట్ గాజుల రాజేష్ మాట్లాడుతూ... నేటి సమాజంలో యువత ఆలోచించకుండా తీసుకునే తప్పుడు నిర్ణయాల వల్ల తల్లిదండ్రులు ఎలాంటి మానసిక క్షోభ అనుభవిస్తారనేది ఈ చిత్రంలో అద్భుతంగా చూపించారని కొనియాడారు. సాగర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని మంచి సందేశాత్మక చిత్రాలు తీయాలని ఆకాంక్షించారు. సినిమా చూసిన ప్రేక్షకులు సైతం చిత్రం చాలా బాగుందని, నేటి యువతకు ఇదొక మంచి స్ఫూర్తిదాయక చిత్రమని ప్రశంసించారు.

?ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు నంది వెంకట్ రెడ్డి, నటులు కోట శంకర్రావు, హీరోయిన్ వరణ్య, ప్రముఖులు మంచి కంటి వెంకటేశ్వర్లు, తోట సుబ్బారావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి లకుమారపు మల్లయ్య, కోశాధికారి కొండూరు ఆంజనేయులు, ఎల్ఐసీ సభ్యులు రాములు, రామలింగం, చారి, లయన్స్ క్లబ్ జెడ్.సి వనం శ్రీనివాసులు, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, గాజుల ఉషారాణి, చేరుపెల్లి జయలక్ష్మి, డాక్టర్ పి.జె. సామ్సన్, శివ పార్వతి, మాకం సువర్ణ మరియు మక్కపల్లి గ్రామ ప్రజలు, సినీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతి కార్యక్రమం

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 41వ వర్ధంతిలి కార్యక్రమం సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రత్నవరం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు శాఖ కార్యదర్శి కన్నెబోయిన సైదయ్య గ్రామీణ అమాలీలు ఁ ట్రాక్టర్ డ్రైవర్ ఁ గ్రామపంచాయతీ వర్కర్స్ ఁ ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు మెంబర్స్ కూరాకుల వెంకటేశ్వర్లు, దున్నమిన్నయ్య , కనకం శ్రీను, పప్పుల తిరపయ్య, ములుగూరి నాగరాజు, ములుగూరి ఉపేందర్, చల్ల వెంకన్న, కలకొండ సాల్మన్, రా జుల వెంకట్ రాములు, బత్తుల సత్యనారాయణ, సీమట సతీష్ , ఉపేందర్, యోహాన్, ఉపేందర్, వెంకన్న , కుంచం ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





# నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ బస్సుల ఫిట్నెస్ తప్పనిసరి -- డీటీఓ బాలు నాయక్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి: రామకృష్ణ

నీలగిరి వార్త,

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక ఫిట్నెస్ సర్టిఫికేట్ లేని బస్సులకు అనుమతి లేదన్న రవాణా శాఖ విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు డ్రైవర్లకు మెడికల్ సర్టిఫికేట్ తప్పనిసరి డ్రైవర్ల కంటి చూపు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశాలు 15 ఏళ్లు దాటిన బస్సులను స్క్రాప్ చేయాలని స్పష్టం కాలం చెల్లిన బస్సులతో విద్యార్థుల రవాణా నిషేధం సిటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించొద్దని హెచ్చరిక నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు, బస్సుల సీజ్ స్కూల్ బస్సులను ప్రైవేట్ పనులకు వాడితే చట్టపరమైన చర్యలు నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రస్తుతం 190 స్కూల్ బస్సులు 54 బస్సులు ఫిట్నెస్ పరీక్షలకు హాజరు ప్రతి బస్సులో ఫస్ట్ ఎయిడ్ కిట్, అగ్నిమాపక పరికరాలు తప్పనిసరి



బస్సుపై పాఠశాల పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలని సూచన విద్యార్థుల వివరాలు, సీటింగ్ నంబర్లు డ్రైవర్ వద్ద ఉండాలి ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ తప్పనిసరి పసుపు రంగు బస్సులను మాత్రమే నడపాలని ఆదేశాలు బస్సులపై నాలుగు వైపులా పార్కింగ్ లైట్లు ఏర్పాటు చేయాలి డ్రైవర్లకు హెవీ లైసెన్స్‌తో పాటు 5 ఏళ్ల



అనుభవం తప్పనిసరి 60 ఏళ్లలోపు డ్రైవర్లకే అనుమతి డ్రైవర్లకు యూనిఫామ్ తప్పనిసరి చేయాలని సూచన ప్రతి నెల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశాలు రోడ్డు భద్రత అవగాహన సదస్సులకు డ్రైవర్లు, క్లీనర్లు హాజరు కావాలి డ్రైవర్లకు ప్రతి నెల బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించాలి విద్యార్థుల భద్రత కోసం బస్సుల్లో సేఫ్టీ గ్రిల్స్ ఏర్పాటు చేయాలి బస్సు మెట్లు విద్యార్థులకు అనుకూలంగా ఉండాలని సూచన విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే యాజమాన్యాలను వదిలిపెట్టబోమన్న డీటీఓ ఫిట్నెస్ లేని బస్సులు రోడ్డెక్కితే సీజ్ చేస్తామని హెచ్చరిక

# ఉపాధి కూలీలను, రైతులను కలిసిన ఎమ్మెల్యే.

నీలగిరి వార్త,, గోదావరిఖని :

పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో మంగళవారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఉపాధి హామీ కూలీలను, రైతులను కలిసి వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా ట్రాక్టర్ నడుపుకుంటూ నేరుగా కూలీలు పని చేస్తున్న ప్రాంతానికి చేరుకుని వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులతో వ్యవసాయ పరిస్థితులు, పంటల సాగు, నీటి వసతి తదితర అంశాలపై చర్చించారు. అనంతరం ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, టోపీలు పంపిణీ చేశారు. కూలీల ఆరోగ్యం కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గ్రామానికి వచ్చి తమ సమస్యలు తెలుసుకోవడం పట్ల కూలీలు, రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# సరస్వతి అంత్య పుష్కరాలకు విద్యుత్ ఏర్పాట్లు పూర్తి


## నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యం.

## టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి.

జయశంకర్ భూపాలపల్లి , మే19,

నీలగిరి వార్త,

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా అన్ని విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 330 ఎనిమిది మీటర్ల స్తంభాలు, 152 తొమ్మిది మీటర్ల స్తంభాలు, 8 పదకొండు మీటర్ల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 5 కి.మీ. 11 కేవీ లైన్, 12 కి.మీ. ఎల్‌టీ లైన్ వేయడం పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం 16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు. విధుల్లో 4 మంది డివిజనల్ ఇంజినీర్లు, 6 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, 13 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు, 12 మంది సబ్ ఇంజినీర్లు, 13 మంది లైన్ ఇన్స్పెక్టర్లు, 9 మంది లైన్మెన్లు, 45 మంది అసిస్టెంట్ లైన్మెన్లు తదితర సిబ్బంది కలిపి మొత్తం 150 మంది విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైన సందర్భంలో వెంటనే మార్పిడి చేయడానికి అదనపు స్పేర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.



దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్, హరిత హోటల్ తదితర కీలక ప్రాంతాలకు డబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినప్పటికీ మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అలాగే బ్రేక్‌డౌన్ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కాళేశ్వరం, మహాదేవపూర్, 132 కేవీ కాటారం సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. "పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం మా ప్రధాన లక్ష్యం" అని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. భక్తులకు విద్యుత్ భద్రతా సూచనలు పుష్కర ఘాట్లు, రహదారులు, పూజా మండపాల సమీపంలో ఎర్ర–తెలుపు రంగుల హెచ్చరిక టేపులు మరియు సైన్‌బోర్డులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యుత్ తీగలకు దగ్గరగా వెళ్లకుండా భక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యుత్ సంబంధిత అత్యవసర పరిస్థితుల్లో టోల్ ఫ్రీ నంబర్ 1912 ను సంప్రదించాలని సీఎండీ విజ్ఞప్తి చేశారు.

# రుద్రారం రంగసాయి పల్లె రైతు వేదికలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు:

రామడుగునీలగిరి వార్త,

రామడుగు మండలం రుద్రారం రంగసాయిపల్లి రైతు వేదికలలో మంగళవారం వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించామని రామడుగు మండల వ్యవసాయ అధికారిని ఎం ప్రభావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కువ యూరియా వాడకం అవసరం మేరకు రసాయనాల వినియోగం పంట మార్పిడి పాటించడం మార్కెట్ లో గిరాకీ ఉన్న వారి రకాల సాగు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల పై రార్స్ జగిత్యాల శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి రైతులకు అవగాహన కల్పించారు. అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం ప్రభావతి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# సింగరేణి కార్మికుల్లారా కార్మిక నాయకుడిననీ చెప్పుకుంటూ ప్రశ్నించే వారిని తన పలికిమాలిన రాతలతో అభాసుపాలు చేస్తున్న భజన పరులతో తస్మాత్ జాగ్రత్త...

## "పేపర్ పులి" నాయకుడి పట్ల అప్రమత్తంగా ఉండాలి: కర్నే బాబురావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త, మే : 19

సింగరేణి కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్న "పేపర్ పులి" నాయకుడి పట్ల అప్రమత్తంగా ఉండాలని సీనియర్ పాత్రికేయుడు, సామాజిక సేవకుడు కర్నే బాబురావు హెచ్చరించారు. మణుగూరులో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ట్రేడ్ యూనియన్ సిద్ధాంతాలకు భిన్నంగా ఒక నాయకుడు స్వయం ప్రకటితంగా వ్యవహరిస్తూ కార్మిక ఉద్యమానికే చెడ్డపేరు తెస్తున్నాడని ఆరోపించారు. అధికారులకు నిత్యం భజన చేయడం, శాలువాలతో తిరగడం, సొంత ప్రచారం కోసమే పనిచేయడం అతని నైజమని విమర్శించారు. ప్రశ్నించే వారిపై పనికిమాలిన రాతలతో బురదజల్లుతున్నాడని, అలాంటి భజనపరుడి పట్ల కార్మికులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

### అవినీతిపై పోరాటం చేశా: బాబురావు

గతంలో తాను మణుగూరు ఏరియాలో జరిగిన పలు అవకతవకలను వెలికి తీసినట్లు బాబురావు గుర్తు చేశారు. 2026లో SMరుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. జీఎం ఆఫీస్ నుంచి పాత కాటా వరకు రోడ్ల నాణ్యతా లోపాన్ని ప్రశ్నించినట్లు చెప్పారు.

### కార్మికుల కోసం చేసిన కృషి


1. స్థానిక ఉద్యోగాలు: OB కంపెనీల్లో 80% స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని వీణ, జిల్లా కలెక్టర్‌కు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చి కొంతమేర విజయం సాధించామన్నారు.
2. SMS ప్లాంట్ టెండర్లు: మస్టర్ విధానం అమలు చేస్తే సింగరేణికి లాభమని, టన్ను బేసిస్ వల్ల కాంట్రాక్టర్లకు కోట్లు వెళ్తున్నాయని డైరెక్టర్లకు వివరించినట్లు తెలిపారు.
3. స్కూల్ బస్సులు: 2024లో చేసిన ఫిర్యాదులతో సింగరేణి స్కూల్ బస్సులు పునఃప్రారంభమయ్యాయి.
4. రిటైర్డ్ కార్మికులు: హెడ్ ఆఫీస్‌లో మాజీ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రవేశ సమస్యను మాజీ జవీణ బలరాం దృష్టికి తీసుకెళ్లగా, నేరుగా అధికారులను కలిసేలా ఆదేశాలు వచ్చాయన్నారు.

### GM ఆఫీస్‌కు రావద్దని ఆదేశాలు

తన అవినీతి వ్యతిరేక పోరాటాన్ని జీర్ణించుకోలేక ఆ "పేపర్ పులి" నాయకుడు తనను టార్గెట్ చేశాడని బాబురాSO to GM, సెక్యూరిటీ సిబ్బందికి మౌఖిక ఆదేశాలు ఇప్పించాడని తెలిపారు. ఇది తన ప్రజాస్వామ్య హక్కులకు భంగం కలిగించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు.

### నేను బ్లాక్‌మెయిలర్‌ను కాదు

"పగిడేరులో SC కుటుంబంలో పుట్టా. మా నాన్న మాజీ సింగరేణి కార్మికుడు. ాదీ కంపెనీలను బ్లాక్‌మెయిల్ చేసే పరాన్నజీవిని కాదు" అని బాబురావు



స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కీడు తలపెట్టనని, ఎవరు తలపెట్టినా ఊరుకోనని హెచ్చరించారు. ఆ నాయకుడిపై తనకు వ్యక్తిగత గొడవలు లేవని, విపరీత ధోరణి మార్చుకొని సింగరేణి పరిరక్షణ, కార్మిక సమస్యలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. ప్రచార పిచ్చి తగ్గించుకోవాలని, లేకుంటే కార్మికులే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కొంతమంది అధికారులు కూడా ఇలాంటి వారికి వత్తాసు పలకడం మాని హుందాగా వ్యవహరించాలని కోరారు.

# ఏఐ, లైఫ్ స్కిల్స్ పై నాలుగు రోజుల ఉచిత శిక్షణకు దరఖాస్తులు

పెద్దపల్లి ప్రతినిధి,నీలగిరి వార్త,

బీసీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఏఐ, లైఫ్ స్కిల్స్ పై నాలుగు రోజుల ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రంగారెడ్డి తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారి సహకారంతో ఈ నాలుగు రోజుల శిక్షణను ఈ నెల నుంచి 3రెల 26 వరకు సాయంత్రం 5 గంటల లోపు పని దినాలలో బీసీ స్టడీ సర్కిల్, కరీంనగర్ కార్యాలయంలో నేరుగా దరఖాస్తు చేసుకోవాల ని సూచించారు. దరఖాస్తు సమయంలో స్టడీ సర్టిఫికెట్స్, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ, ఆధార్ కార్డు పత్రాలు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటో సమర్పించాల్సి ఉంటుందని సూచించారు. ఈ శిక్షణకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 08782-268686 ను సంప్రదించాలని ఆయన కోరారు.

# ఎరువుల ధరలు వెంటనే తగ్గించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ఇటీవల భారీగా వ్యవసాయానికి సంబందించిన ఎరువులు భారీగా పెరిగాయి అని వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఎరువుల ధరలు తగ్గించాలని కొవ్వూరు మండల టీడీపీ పార్టీ క్లస్టర్ ఇంచార్జి కే. వి. కే రంగారావు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రైతుల వ్యవసాయానికి సంబంధించి పెట్టుబడి ఎక్కువ రాబడి తక్కువ ఉందని పెరిగిన ధరలు భరించలేని విధంగా ఉన్నాయని అన్నారు. రైతులు ఎక్కువగా ఉపయోగించే 20:20:13 రకం 1500/- నుండి 2250/- 14:35:15 2150/- నుండి 2350/- 10:26:26 1950/- నుండి 2250/- వరకు పొటాష్ 1850/- నుండి 1975/- వరకు పెరిగాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇచ్చి పెరిగిన ధరలు తగ్గించాలని లేకపోతే ఖరీఫ్ లో రైతులు ఇబ్బందులు ఎదురుకోవలసి వస్తుంది.ఎరువులు కంపెనీలు ఇంకా ధరలు పెరుగుతాయి అంటున్నారు.ప్రభుత్వం వెంటనే పాల్గొని కంపెనీ ధరలు నియంత్రణ చేసి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం వారికి విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఏఎంసీ బూరుగుపల్లి జన్మదిన వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



కొవ్వూరు: టీడీపీ సీనియర్ నాయకులు, కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బూరుగుపల్లి వీర రాఘవులు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్. జవహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జవహర్ సమక్షంలో బూరుగుపల్లి వీరరాఘవులు తన కుటుంబ సభ్యులతో కలిసి జన్మదిన కేక్‌ను కట్ చేశారు. వీర రాఘవులు కు జవహర్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని 'వాత్సల్య వృద్ధాశ్రయం లోని వృద్ధులకు వీర రాఘవులు కుటుంబ సభ్యులు పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి, మధ్యాహ్న భోజన వితరణ చేశారు. ఆయన స్వగ్రామమైన వాడపల్లి లో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు, బాటసారులకు చల్లని మజ్జిగను అందజేసి దాహార్తిని తీర్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, రాజకీయ నాయకులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీర రాఘవులు కు శుభాకాంక్షలు తెలిపారు



# జగన్ పాలనలో దళితులపై అణచివేత.. ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ఎస్సీ, బీసీల సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో దళితులను తీవ్ర అణచివేతకు గురిచేశారని, ఆయన నిజమైన "దళిత ద్రోహి" అని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం కొవ్వూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ?గత ప్రభుత్వ హయాంలో దళితులపై దాడులు, అన్యాయాలు, హత్యలు విపరీతంగా పెరిగిపోయాయని ఆయన ఆరోపించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 200 మందికి పైగా దళితులు దారుణ హత్యలకు గురయ్యారని, ఈ నల్లటి చరిత్రను దళిత సమాజం ఎప్పటికీ మర్చిపోలేదని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు.

?గత ప్రభుత్వం దళితుల పట్ల ఎంత అమానుషంగా వ్యవహరించిందో చెప్పడానికి నాటి ఘటనలే సాక్ష్యాలని ఎమ్మెల్యే విమర్శించారు. నాటి వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు తన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని అత్యంత దారుణంగా హత్య చేసిన ఉదంతంలో అప్పటి ప్రభుత్వం నేరస్థులను కాపాడే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో కనీసం మాస్క్ అడిగినందుకు ఒక దళిత వైద్యుడిని రోడ్డుపై బట్టలు ఊడదీసి, చిత్రహింసలకు గురిచేసి, మానసిక వేదనతో చనిపోయేలా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.?ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాల్సిన నాటి ప్రభుత్వమే.. హక్కుల కోసం ప్రశ్నించిన దళితులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడిందని దుయ్యబట్టారు. దళితుల ఓట్లతో గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చాక వారిపైనే దాడులు చేయించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని విమర్శించారు. ?ఈ సమావేశంలో స్టేట్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావుతో పాటు ఎస్సీ నాయకులు కళాధర్ చక్రవర్తి, పెనుమాక జయరాజు, గెడ్డం జగన్, బొండాడ సత్యనారాయణ, మానెల్లి అనిల్, తిగిరిపల్లి కనకరత్నం, వరిగెటి కాంతరాజు, కొక్కిరిపాటి వెంకటేష్, పెదపాటి కృష్ణ మోహన్, వగల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు



# క్రైస్తవుల ప్రార్థన మందిరాలపై దాడులను అరికట్టి ప్రభుత్వం రక్షణ కల్పించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : రాష్ట్రంలో క్రైస్తవులపై క్రైస్తవ ప్రార్థన మందిరాలపై జరుగుతున్న దాడులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి క్రైస్తవులకు రక్షణ కల్పించాలని, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొవ్వూరు నియోజకవర్గం క్రిస్టియన్ జేఏసీ చైర్మన్ కె సాక్షి బాబు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లిలో క్రైస్తవ నాయకుడు అభినయ్ దర్శ పై మతోన్మాదులు మారణాయుధాలతో దాడులకు పాల్పడి, హతమారుస్తాం అని హెచ్చరించడం పట్ల కొవ్వూరు నియోజకవర్గం క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం కొవ్వూరు పట్టణంలోని నాలుగో వార్డ్ సెయింట్ పాల్స్ లూథరన్ చర్చ్ నందు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రిస్టియన్ సేవా సంఘ్ జాతీయ కన్వీనర్ బొంతా శ్యామ్ రవి ప్రకాష్ మాట్లాడుతూ క్రైస్తవులపై దాడులు హేయమైన చర్య అని, ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ హక్కు ఉందని, దేశంలో ఎవరు ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చునని, మత ప్రచారం చేసుకోవచ్చునని, అయినప్పటికీ మతోన్మాదులు క్రైస్తవులపై దాడులకు పాల్పడడం దుశ్చర్య అని అన్నారు. అభినయ్ దర్శ పై జరిగిన దాడి దుర్మార్గమని దాడికి పాల్పడిన వారిని రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, కొవ్వూరు నియోజకవర్గం క్రిస్టియన్ జేఏసీ ఆధ్వర్యంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు పట్ల ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే త్వరలోనే కార్యాచరణ



ప్రకటిస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి సెక్రెటరీ వి అబ్రహం యూపీఐ ప్రెసిడెంట్ ఎల్ బుజ్జి బాబు కొవ్వూరు రూరల్ అర్బన్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి ఫిలిప్ కుమార్ కార్యదర్శి కే ఆనంద్ రాజు సిఎస్ఎఫ్ అధ్యక్షులు ఈ జోసెఫ్ ఎన్సిసి వైస్ ప్రెసిడెంట్ ఎం హజ్మీయ రాజు ఎన్సిసి అధ్యక్షులు విజయ విల్సన్ ఎన్సిసి సభ్యులు ఆర్ ప్రేమ్ కుమార్ డి దేవిద్రాజు తదితర క్రిస్టియన్ జేఏసీ సభ్యులు పాల్గొన్నారు

# బ్యాంకుల ద్వారా రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం.

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**జయశంకర్ భూపాలపల్లి.మే 19, నీలగిరి వార్తా**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించిన వార్షిక క్రెడిట్ ప్రణాళిక 3210.51 కోట్లు నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో డిసిసి, డీఎల్ఆర్సీ మరియు 2026-27వార్షిక రుణ ప్రాణాళిక కార్యక్రమాలపై బ్యాంక్ కంట్రోలర్లు, డిఆర్డీఓ, ఎస్సి, ఎస్టీ, బిసి, మెప్మా తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... వ్యవసాయం మరియు అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకుల ద్వారా విస్తృత స్థాయిలో రుణాలు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. ఫార్మ్ క్రెడిట్ కింద పంట ఉత్పత్తి, నిర్వహణ, మార్కెటింగ్ కోసం రూ. 1273.51 కోట్లు, వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలకు టర్మ్ లోన్ల రూపంలో రూ. 762.61 కోట్లు కేటాయించగా, మొత్తం వ్యవసాయ రుణ సామర్థ్యం రూ. 2341.31 కోట్లుగా నిర్ణయించబడినట్లు పేర్కొన్నారు.అదేవిధంగా, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలకు రూ. 112.89 కోట్లు, విద్యకు రూ. 19.77 కోట్లు, గృహ నిర్మాణానికి రూ. 82.00 కోట్లు, పునరుత్పాదక శక్తి రంగానికి రూ. 1.44 కోట్లు, ఇతర రంగాలకు రూ. 19.80 కోట్లు, సామాజిక మౌలిక వసతులకు రూ. 22.28 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం ప్రాధాన్య రంగాలకు రూ. 2599.49 కోట్లు, ప్రాధాన్యేతర రంగాలకు రూ. 611.02 కోట్లు కేటాయించబడగా, మొత్తం వార్షిక క్రెడిట్ ప్రణాళిక పరిమాణం రూ. 3210.51 కోట్లుగా నిర్ణయించబడినట్లు కలెక్టర్ వివరించారు.జిల్లా అభివృద్ధికి బ్యాంకులు, అధికారులు సమన్వయంతో



పని చేసి ఈ లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రైతు భీమా, ఉపాధి హామీ పథకం తదితర నిధులు నిలుపుదల చేస్తున్నారని ప్రభుత్వం ఇచ్చే చేయొద్దని సూచించారు. స్వయం ఉపాధికి అందించే యూనిట్లులో పాడి పరిశ్రమకు సంబంధించి స్థానికంగా కినుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి తీస్తున్న యూనిట్లు ఇక్కడి వాతావరణాన్ని తట్టుకోలేక తక్కువ పాలు ఇస్తున్నాయని, కొన్ని చనిపోతున్నాయని మార్చేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంట రుణాలు బాకి ఉన్న రైతుల జాభితా ఇస్తే అవగహన కల్పించి రికవరీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని సూచించారు. విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని బ్యాంకర్లు, విద్యా, వైద్య రంగాలకు సహకరించాలని తెలిపారు. అజాం నగర్, చల్లగరిగే, కొడవటంచ, గన్ పూర్ లలో బ్యాంక్ బ్రాంచ్ లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, ఆర్బిఐ ఎల్డిఓ యశ్వంత్ సాయి, నాబార్డ్ డీడీఎం టిసి రవి మున్సి పల్ చైర్ పర్సన్ బుర్ర కొము రయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిఆర్డిఓ బాల కృష్ణ, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, డి టి డబ్ల్యూ ఓ నాగ సాగర్, బ్యాంక్ కంట్రోలర్లు తదితరులు పాల్గొన్నారు.బి

# రేవంత్ రెడ్డి నువ్వు రైతువా.. నకిలీ రైతువా...

## మాజీ ఎమ్మెల్యే గండ్ర..

**జయశంకర్ భూపాలపల్లి.మే 19, నీలగిరి వార్తా**

హైదరాబాద్ లోని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ.. .ఆరుగాలం కష్టపడి పనిచేసిన రైతులు పండించిన ధాన్యం అమ్ముకోలేక పోవడంలో వైఫల్యానికి కారణం ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు ప్రణాళిక లేకపోవడమే దీనికి ప్రధానమైనటువంటి కారణం. ప్రతి విషయంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు.రైతులకు ప్రధానంగా కావాల్సిన గన్ని బ్యాగ్స్ సప్లై చేయడంలో మొదలుకోని దానికి కావలసి నటువంటివి ఏర్పాటు చేసుకోవడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది.అసలు ప్రభుత్వానికి రైతులన్న, రైతు సమస్యలన్న ఆలోచన లేనటువంటి పరిస్థితి కనిపిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రికి తిరగడానికి సమయం ఉంది కానీ,రైతులు పండించిన పంట కొనుగోలు పై ఆలోచన చేయడానికి సమయం లేదా..?అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి నువ్వు రైతు బిడ్డవి అని ఫోజులు కొడతావ్ కదా... అసలు నువ్వు రైతువా.. నకిలీ రైతువా...?రైతులు మా తరుపున కొట్లాడాలి, మాకు న్యాయం చేకూరేలా కార్యాచరణ చేపట్టాలి అని మమ్మల్ని కోరుతున్నారు. మక్కలు పండించిన రైతుల బాధ వర్ణనాతీతం అని దుయ్యాపట్టారు. నా నియోజకవర్గం భూపాలపల్లిలో రైతులే గన్ని బ్యాగులు తెచ్చుకోవాలి, రైతులే 51.5 కిలోలు కాంట వేయాలి, వాహనాల్లో లోడింగ్ చేసుకోవాలి, అన్లోడింగ్ చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. నేడు దళారీ వ్యవస్థ పై మళ్ళీ రైతన్న ఆధారపడే వ్యవస్థ మొదలయింది. ఒక్క జయశంకర్ భూపాలపల్లినే కాదు యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని సెంటర్లన్ని కాంగ్రెస్ నాయకుల కన్నుసన్నల్లో, వారి డైరెక్షన్లో నడుస్తున్నాయి. కాబట్టి ఇప్పటికైన ముఖ్యమంత్రి ఇప్పటి వరకు పంటలను ప్రభుత్వం కొన్నది అని పేపర్లలో ఫోజులు కొట్టడం కాదు, గాల్లో తిరుగుతూ చేతులు దులుపుకోవడం కాదు, ప్రభుత్వం మీ చేతుల్లో ఉంది ఇప్పటివరకు కనీసం రాష్ట్రంలో రైతులు ధాన్యం ఎన్ని ఎకరాలలో వేశారు, ఎంత దిగువడి వచ్చింది, దానికి కావాల్సిన కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గోదాంల ఏర్పాటు వంటి వాటిపై ఒక్కసారి



అయిన సమీక్షా చేశారా...? మేము వస్తే రైతురాజ్యం వస్తది అని ప్రజలను నమ్మించి మోసం చేసినవ్..ప్రజలు నేడు చెప్తున్నారు ఈ రాష్ట్రంలో రైతులను మోసం చేసిన వ్యక్తి ఎవరూ అంటే రేవంత్ రెడ్డి... రైతు బాంధవుడు, రైతు రాజ్య స్థాపకుడు ఎవరూ అంటే అది కేసిఆర్ అని. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు ఈ రోజు మీకు అధికారం ఇచ్చిన పాపానికి రైతులు ఇబ్బంది పడుతున్నారు.కేసీఆర్ గారి చొరువతో రైతులు రెండు నుండి మూడు లక్షల ఎకరాలలో ఫామాయిల్ పంట వేయడం జరిగింది.యూరియా యాప్ పెట్టిర్రు, ఆ యాప్ పనిచేయడం లేదు కాబట్టి వెంటనే యూరియా యాప్ ఓపెన్ చేసి ఆయిల్ఫామ్ పంట రైతులకు యూరియా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర పెంచినట్టు ప్రకటించి ఒకపక్క డిజిల్ ధరలు మరొక పక్క రైతుల ఉపయోగించే కాంప్లెక్స్ ఎరువుల ధరలు కూడా పెంచడం జరిగింది.ఇప్పటికైన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులపై అదనపు భారం పడకుండా, రైతులు ఇబ్బందులు పడకుండా రైతుల విషయంలో ఆలోచన చేయమని భారత రాష్ట్ర సమితి పార్టీ రైతుల తరుపున ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రభుత్వ విప్ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ నాయకులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

### వేములవాడ రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సోయినేని కరుణాకర్

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ నీ మర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రూరల్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా నా పైన నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇట్టి అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తూ అన్ని విధాల కాంగ్రెస్ వర్గాలను నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోయి రాబోయే రోజుల్లో మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నా వంతుగా అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలుపుతూ సోయినేని కరుణాకర్ మరొక్కసారి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు ఇచట రూరల్ మండలం ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





## శాంతిభద్రతల పరిరక్షణలో పీస్ కమిటీ సేవలు ప్రశంసనీయం

### -చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

శాంతి భద్రతల పరిరక్షణలో సెంట్రల్ పీస్ కమిటీ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని చిక్కడపల్లి ఏసీపీ జి.రణవీర్ రెడ్డి అన్నారు. ఏసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బర్కత్ పుర ప్రాంతానికి చెందిన సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్. శరత్ శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతినిధిబృందం మంగళవారం రణవీర్ రెడ్డిని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. వచ్చే బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకునే విధంగా పీస్ కమిటీ ప్రతినిధులు ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా ఉండాలని సూచించారు. చిక్కడపల్లి (కాచిగూడ, చిక్కడపల్లి, ముషీరాబాద్ పోలీస్ స్టేషన్లు) ఏసీపీ పరిధిలో బక్రీద్ పండుగ ఏర్పాట్లపై పీస్ కమిటీ సభ్యులతో చర్చించారు. కార్యక్రమంలో సెంట్రల్ పీస్ కమిటీ సికింద్రాబాద్ జోన్ అధ్యక్షుడు ఎస్.నారాయణరెడ్డి, ఎన్. శరత్ శ్యామ్, సయ్యద్ ఫరీదుద్దీన్ యూనుస్, ఎం.చంద్రశేఖర్, అబ్దుల్ ఖదీర్, సయ్యద్ ఖలీద్ , యు.రమణారావు, సయ్యద్ అరఫాతుల్లా, మల్లం రమేష్, మహ్మద్ ఆలీ, శ్రీమతి శ్రీలత, మున్నా నాయక్, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.





## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్ గా జనపాల వెంకటయ్య

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



హైదరాబాదులో రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యవర్గాన్ని నూతనంగా ఎన్నుకున్నారు. అందులో జనపాల వెంకటయ్య ను రాష్ట్ర అడిషనల్ సెక్రెటరీ జనరల్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అదేవిధంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఈ సమావేశంలో జనపాల వెంకటయ్య మార్చి 24 నుంచి రిటైర్మెంట్ అయినా ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇంతవరకు రెండు సంవత్సరాలు గడిచిపోయిన రిటైర్మెంట్ బకాయిలు అందడం లేదు. ప్రభుత్వం విడుదల వారీగా చెల్లిస్తామని చెప్పిన అవి మాటలు వరకే పరిమితం అవుతున్నాయి. ఆ రిటైర్మెంట్ ఫలితాలు బకాయిలు అందక అనేకమంది తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయులు ఆవేదనతో రోగాలపాలై అనేక రోగాలతో ఎంతో మంది చనిపోయారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తుంది ఇప్పటికైనా ముఖ్యమంత్రి గౌరవ ముఖ్యమంత్రి చర్య తీసుకుని రిటైర్మెంట్ ఉద్యోగుల ఉపాధ్యాయుల చావులు మరణాల ఆపాలని జలపాల వెంకటయ్య రిటైర్మెంట్ అసోసియేషన్ అడిషనల్ జనరల్ సెక్రెటరీ అన్నారు. ఎంతో మంది ఎదురుచూస్తూ వారి బకాయిలు రాలేక రోగాలతో ప్రాణాలు పోతున్నాయి. తక్షణమే రిటైర్మెంట్ బకాయిలు ఏక మొత్తంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని రిటైర్మెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ జనరల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# అసైన్డ్ భూముల ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలి : జింక శ్రీధర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ మరియు భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో దళిత, గిరిజన నిరుపేద అర్హులకు కేటాయించిన ప్రభుత్వ అసైన్డ్ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో వారి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్, ముష్టిపల్లిలోని సర్వే నంబర్ 51లో సుమారుగా రెండు ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమి ఆక్రమణకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారని, ఆ ఫిర్యాదుపై అధికారులు చేసిన విచారణను ప్రజలకు తెలుపాలని కోరుతూ, మరియు తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిరిసిల్ల-సిద్దిపేట ప్రధాన రహదారి సమీపంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమి స్థానికేతరులైన సిరిసిల్ల పట్టణానికి చెందిన వ్యక్తిపై రిజిస్ట్రేషన్ అయి ఉండడం 1977 చట్టం నిబంధనలకు వ్యతిరేకమని అన్నారు. అసైన్డ్ భూమి స్థానిక దళిత గిరిజన నిరుపేద అర్హులకు ప్రభుత్వం అందించాలని చట్టాలు సూచిస్తున్నప్పటికీ చట్ట వ్యతిరేకంగా స్థానికేతరులు అసైన్డ్ భూమిని ఆక్రమించడంపై అధికారులు విచారణ జరిపి దళిత గిరిజన అర్హులైన నిరుపేద ప్రజలకు అందించాలని అధికారులను కోరారు.బహుజన సేన జిల్లా అధ్యక్షులు జింక శ్రీధర్, భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షులు దొబ్బల ప్రవీణ్, బహుజన సేన గౌరవ అధ్యక్షులు గుడిసె మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్, యంగ్ మ్యాన్ అంబేద్కర్ రిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పెరుమండ్ల శ్రీకాంత్, పడిగె మహేష్, సిరిగిరి రాము, సుంకపాక వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## హ్యూమన్ రైట్స్ కార్యవర్గ సభ్యుల సమావేశం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

మంచిర్యాల జిల్లా ఆల్ ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది సభాధ్యక్షులు గా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బెజ్జాల ఆనంద్ సభాధ్యక్షులుగా నిర్వహించి మీటింగ్ ను కొనసాగించడం జరిగింది ముఖ్య అతిథులుగా నేషనల్ అధ్యక్షులు డాక్టర్ సురేష్ కుమార్ మరియు హ్యూమన్ వింగ్ నేషనల్ చైర్మన్ ఫిలోమిన మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి సతీష్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి సాబీర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి సాగర్, మంచిర్యాల జిల్లా మహిళా ఉపాధ్యక్షులు మర్రి అపూర్వ, మహిళా సెక్రెటరీ మహమ్మద్ జహీదా , ముఖ్య అతిథులుగా విచ్చేసి కార్యవర్గ సమావేశం 200 మందితో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో నేషనల్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ.. పలు హక్కుల గురించి అవగాహన సదస్సు గురించి మాట్లాడటం జరిగింది చట్టాల గురించి పోక్స్ చట్టం, మహిళలపై జరుగుతున్న అన్యాయాల గురించి మాట్లాడుతూ సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంత గొప్ప మీటింగ్ కి ఆదరించినా అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.




## వేములవాడలో కౌమార బాలికలకు హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలో "99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక"లో భాగంగా స్థానిక బస్తీ దవాఖానాలో కౌమార బాలికల కోసం ప్రత్యేక హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జి. లోకేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 15 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కౌమార బాలికలకు అనీమియా (రక్తహీనత), డయాబెటిక్ మరియు (బాడీ మాస్ ఇండెక్స్) వంటి పలు రకాల కీలక ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి పట్టణంలోని బాలికలు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకుని, వైద్యుల సలహాలు పొందారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జి. లోకేష్‌తో పాటు మెప్మా ఏఓ ఫసత్ అలీబేగ్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్ నయీం, ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య, టీఎమ్సి భూలక్ష్మి, బస్తీ దవాఖానా డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎం మెప్మ సిఎల్ఆర్పిఎస్ మరియు ఆర్పి లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.










## మహమ్మద్ రషీద్ చొరవతో ఐఓసీ డ్రైవర్లు, క్లీనర్ల ఐదేళ్ల జీతల సమస్యకు పరిష్కారం..!!

**నీలగిరి వార్త పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : మే 19:**

ఐఓసీ లారీ ట్యాంకర్ డ్రైవర్లు, క్లీనర్లు గత ఐదు సంవత్సరాలుగా జీతాలు పెరగక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిలో, వారి దీర్ఘకాల సమస్యకు ఇప్పుడు పరిష్కారం లభించింది. ఈ సమస్యను ప్రధానంగా తీసుకుని యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ రషీద్ ముందడుగు వేశారు. కార్మికుల కష్టాలను స్వయంగా అర్థం చేసుకుని ఆయన యాజమాన్యంతో కీలక చర్చలు జరిపారు. సమస్యను బలంగా ప్రతిపాదించడంతో కేవలం రెండు నుండి మూడు రోజుల్లోనే యాజమాన్యం స్పందించింది.తాజా నిర్ణయం ప్రకారం డ్రైవర్లు, క్లీనర్ల జీతాల్లో రెండు వేల రూపాయల పెంపు చేయనున్నట్లు యాజమాన్యం ప్రకటించింది. గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన జీతాల సమస్యకు ఇది తాత్కాలికమైనప్పటికీ గణనీయమైన ఉపశమనంగా కార్మికులు భావిస్తున్నారు. ఈ మొత్తం పరిణామంలో యూనియన్ అధ్యక్షుడు మహమ్మద్ రషీద్ కీలక పాత్ర పోషించడం వల్లే సమస్యకు వేగంగా పరిష్కారం లభించిందని కార్మిక వర్గం అభిప్రాయపడుతోంది. ఆయన కృషిని కార్మికులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని శాశ్వత పరిష్కారాల కోసం యూనియన్ మరింతగా చర్చలు కొనసాగిస్తుందని సమాచారం.





## ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో శాంతి కమిటీ సమావేశం

### ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఎల్లారెడ్డి ఎస్. శ్రీనివాస రావు గారి ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజా రెడ్డి సీఐ ఎల్లారెడ్డి, రాజు ఎస్సై ఎల్లారెడ్డి మరియు పట్టణానికి చెందిన ప్రముఖులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.పట్టణంలో శాంతి భద్రతలు కాపాడడం, సామరస్య వాతావరణాన్ని కొనసాగించడం, రాబోయే పండుగలు, కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనల గురించి వెంటనే సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

పట్టణంలో శాంతి, భద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని పేర్కొంటూ సమావేశం ముగిసింది.



## ఓటరు సందేహాలకు కోసం హెల్ప్ డెస్క్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ఓటరు సందేహాలు పరిష్కరించే కొరకు ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు నేలకొండపల్లి తాసిల్దార్ రాంప్రసాద్ తెలిపారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం హెల్ప్ డెస్క్ న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు సందేహాలు నివృత్తి కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు నేలకొండపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం లో ముగ్గురు సిబ్బందిని నియమిస్తూ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో ఇంచార్జ్ సింగ్ జూనియర్ సహాయకులు, 9866564712, హెల్ప్ డెస్క్ , టి వెంకట రాములు రికార్డ్ అసిస్టెంట్, సెల్ నెంబర్. 9618684729, హెల్ప్ డెస్క్ వీరయ్య రికార్డ్ అసిస్టెంట్ సెల్ నెంబర్. 9912259978 పైవారిని నియమిస్తూ తెలపనైనది మరియు మండలంలోని ఓటర్లకు సందేహాలు కలిగితే ఇక్కడ ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ నెంబర్ల ద్వారా మీ యొక్క సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపినారు. ఈ విలేకర్ల సమావేశంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆలస్యం మధుసూదన్ రావు, అల్లం రవికుమార్ ఉన్నారు.



## ప్రతీ దరఖాస్తు ను క్షేత్ర స్థాయి లో నివేదిక విచారణ పూర్తి చేయాలి ప్రజా దర్బార్ లో దరఖాస్తుల సమీక్ష లో కలెక్టర్ దివాకర్

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ప్రజా దర్బార్ లో వచ్చిన దరఖాస్తు లను క్షేత్ర స్థాయిలో నివేదిక విచారణ ను వారం లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర్ ఆదేశించారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం ప్రజా దర్బార్ దరఖాస్తుల పై సమీక్ష సమావేశం ను నిర్వహించారు. పలు రికార్డులను పరిశీలించారు. ప్రజా దర్బార్ దరఖాస్తు లు ఏ స్థాయిలో ఉన్నాయి...ఏ విధంగా పూర్తి చేస్తున్నారు. అనే విషయాల పై కలెక్టర్ తెవిన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా దరఖాస్తుల పరిశీలనకు తీసుకుంటున్న చర్యలు ఏమిటీ అని తెలుసుకున్నారు. పరిష్కారం కు తీసుకోవాలిన పలు జాగ్రత్తలను వివరించారు. తగిన సూచనలు, సలహాలు అందించారు. మూడు క్లస్టర్స్ లో వచ్చిన ప్రజా దర్బార్ లో వచ్చిన 686 దరఖాస్తుల ను దరఖాస్తుల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రజా దర్బార్ దరఖాస్తులన్నింటినీ క్షేత్ర స్థాయిలో పరిలలించి వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడ రిజెక్ట్ చేయకుండా అన్ని దరఖాస్తు లను పరిష్కరించాలని ఆదేశించారు. వారం రోజులలో దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన " పలు సమస్య పై వినతి ప్రతాలను అందించారు. వాటిని పరిష్కరించాలని తహా శిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్ .ఐ .లు ఆలస్యం మధుసూదన్ రావు, అల్లం రవికుమార్ లు ఉన్నారు.




## ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం..

**ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం**

ఉద్యమకారులు సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా నాయకులు మాదా శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండలం కొత్త కొత్త గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణ ఉద్యమకారుల కొరకు కమిటీ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యమకారుల కమిటీ చైర్మన్ కే కేశవ లకు ఎమ్మెల్సీలు కోదండరాం , అద్దంకి దయాకర్ లకు రుణపడి ఉంటామని అన్నారు. ఉద్యమకారులను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా న్యాయం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యమంలో అనేక త్యాగాలతో ఉద్యమం జరిగిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదన్నారు. ఉద్యమకారులను గుర్తించి 250 గజాల స్థలం, 25 వేల రూపాయలు పెన్షన్, హెల్త్ కార్డు బస్ పాసు ఉద్యమకారుల గుర్తింపు కార్డు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లను కోరారు. ఆరోజు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడికి ఈ అవకాశం కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని సానుకూలంగా ఉద్యమకారుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు మందటి వెంకటేశ్వరరావు, తీగ రాములు గూగు లోతు ఆంజనేయులు సురగాని యాకయ్య మేకల వెంకటేశ్వర్లు కర్లపూడి కోటయ్య తదితరులు పాల్గొన్నారు



# అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి

### హౌసింగ్ సొసైటీ కి 23 ఎకరాల స్థలాన్ని అప్పగించాలి

### ముగ్గురు మంత్రులు ఉన్న తీరని అన్యాయం

### ఖమ్మంలో జర్నలిస్టుల నిరసన ప్రదర్శనలో ఆకుతోట

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 19:**

జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిర్లక్ష్య ధోరణి జర్నలిస్టు వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా ఉన్నాయని, గత ప్రభుత్వం క్యాబినెట్ లో 23.2 ఎకరాల భూమిని ఖమ్మం జర్నలిస్టులకు కేటాయిస్తూ జీవో జారీ చేశారని , కానీ వాటిని అమలు చేయడంలో నేటి పాలక పక్షాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ టీజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖమ్మం ప్రెస్ క్లబ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా అమరవీరుల స్తూపం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద జర్నలిస్టులు నివాళులు అర్పించిన అనంతరం జరిగిన సభలో టి యు డబ్ల్యు జె (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు పరిశీలిస్తామని అనేక వాగ్దానాలు చేసిన నేటి పాలకులు అధికారంలోకి వచ్చాక జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో ద్వంద వైఖరి అవలంబించడం బాధాకరం అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి కూడా జర్నలిస్టులకు కేటాయించిన 23.2 ఎకరాల భూమిని హౌసింగ్ సొసైటీ ద్వారా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడంలో కాలయాపన చేయడం మంచిది కాదన్నారు. ఈనెల 21న జరిగే క్యాబినెట్ సమావేశంలో సరైన నిర్ణయం తీసుకొని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు వచ్చే విధంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనేక చీకటి జీవోలు జారీ చేస్తూ కోత విధించే విధంగా వ్యవహరించడం సరైంది కాదు అన్నారు. ఈ కార్యక్రమంలో




సీనియర్ జర్నలిస్టు రామిశెట్టి విజేత, జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా వీడియో గ్రాఫర్స్ అధ్యక్షులు నాగరాజు,ఎలక్ట్రానిక్ మీడియా నగర కార్యదర్శి కె .అశోక్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు పానకాలరావు, ముత్యాల కోటేశ్వరరావు, రేపాక యాదగిరి, పులి శ్రీను ,మూల జీవన్ రెడ్డి, నాయకులు మురళి, నరేష్, నల్లమోతు శ్రీను, ఉల్లోజు రమేష్, జక్కుల వెంకటరమణ, హుస్సేన్, ఈసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, శ్రీధర్, ఎన్ రమేష్, సాయి, రామకృష్ణ, తోట గణేష్, పెంటి వెంకటేశ్వర్లు, ఉత్కంఠం శ్రీనివాస్, మహిళ జర్నలిస్ట్ రోజా, రవీందర్ ,నాయుడు, వేణుగోపాల్, శేఖర్, మధు, సుధాకర్, బాబు, లింగయ్య, సతీష్ ,మహేష్, నరసింహారావు, నాగేశ్వరరావు, గుండు శ్రీను, వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షనర్ల సజీవ నిర్ధారణకు ఫేస్ రికగ్నిషన్ యాప్ వినియోగంపై శిక్షణ.

### వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, సీఓలకు బల్దియా ప్రధాన కార్యాలయంలో అవగాహన కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

చేయూత పెన్షనర్ల సజీవ నిర్ధారణ (లైవ్‌నెస్ సర్టిఫికేషన్) ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు ఫేస్ రికగ్నిషన్ యాప్ వినియోగంపై వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లకు (సీఓలు) మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వార్డు వారీగా సంబంధిత సిబ్బందికి ప్రత్యేక లాగిన్లు అందజేశామని తెలిపారు. ప్రతి వార్డులోని కమ్యూనిటీ హాళ్లు, వార్డు కార్యాలయాల్లో చేయూత పెన్షనర్లకు సజీవ నిర్ధారణ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు.పెన్షనర్ల ముఖ గుర్తింపు (ఫేస్ రికగ్నిషన్) ద్వారా యాప్‌లో వివరాలను నమోదు చేసి, వారి సమాచారాన్ని సకాలంలో నవీకరించాలని




అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా పెన్షన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా, సులభతరంగా కొనసాగుతుందని తెలిపారు.అదేవిధంగా, చేయూత పెన్షనర్లందరి సజీవ నిర్ధారణ ప్రక్రియను జూన్ 15వ తేదీలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన ప్రతి పెన్షనర్‌కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వార్డు స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఉప కమిషనర్ (అడ్మిన్) సమ్మయ్య, డీఆర్‌డీఓ ఏపీడీ రేణుక, డీఆర్‌డీఏ ఏపీవో (పెన్షన్స్) శ్రీనివాస స్వామి, పెన్షన్స్ డీపీఎం రేవతి, మెప్మా టీఎంసీ రమేష్, టీవోటీలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటిస్తేనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీ.

### జిల్లా కలెక్టర్ / బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నగర పరిధిలో భవన నిర్మాణాలకు సంబంధించిన నిబంధనలు, మార్గదర్శకాలు పూర్తిస్థాయిలో పాటించిన పక్షంలోనే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లను జారీ చేస్తామని హనుమకొండ జిల్లా కలెక్టర్ / బల్దియా ప్రత్యేకాధికారి చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీకి సంబంధించి మంగళవారం నగరంలోని ప్రశాంత్‌నగర్, అశోక్ కాలనీ, సిద్దార్థ్‌నగర్, పెద్దమ్మగడ్డ ప్రాంతాల్లో నిర్మించిన భవనాలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భవన యజమానులు సమర్పించిన ధ్రువపత్రాలను పరిశీలించడంతో పాటు, నిర్మాణాలకు సంబంధించిన కొలతలను స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవన నిర్మాణ అనుమతులకు అవసరమైన పత్రాలు, సాంకేతిక ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు పూర్తిగా అమలు చేసిన తర్వాత మాత్రమే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నగర అభివృద్ధి, ప్రజల భద్రత దృష్ట్యా నిర్మాణ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.అనుమతుల కోసం సమర్పించిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలిస్తున్నామని, ప్రతి అంశాన్ని క్షేత్రస్థాయిలో ధృవీకరించిన అనంతరమే తుది అనుమతులు జారీ చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, టీపీఎస్ అవినాష్ తదితర అధికారులు పాల్గొన్నారు.



## డీజీపీ సివి ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన.

### వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ డిజిపి పదవి బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

## పెండింగ్ అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలి.

## జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

జీడబ్ల్యూఎంసీ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల పురోగతి, స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలు, తాగునీటి సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహాత్ బాజ్‌పాయి మంగళవారం జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూజీడీ డీపీఆర్‌లో కోరిన అంశాలను వెంటనే సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నగరంలో సి అండ్ డి వ్యర్థాల నిర్వహణ కేంద్రం ఏర్పాటు, ఎంఆర్ఎఫ్ ప్లాంట్ స్థాపన, చిల్డ్రన్ పార్క్ అభివృద్ధి, ఉర్సు బండ్ అభివృద్ధి పనులు, ప్లానిటోరియం ఏర్పాటు పురోగతి వంటి అంశాలపై వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరంలోని 66 ప్రాంతాల్లో హైమాస్ట్ లైట్ల టెండర్ ప్రక్రియ పూర్తయినందున వెంటనే ఏర్పాటు పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో నగరానికి ఉత్తమ ర్యాంకు సాధించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. పీఎంఈజీపీ పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు పొందించి కొకనట్ కాయిర్ ప్లాంట్ ఏర్పాటు చేసే అంశంపై ప్రత్యేకంగా సమీక్షించారు. మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. నగరంలో వినియోగంలో లేని నల్లా కనెక్షన్ల తొలగింపు ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎస్టీపీ నిర్వహణ సమర్థవంతంగా కొనసాగాలని, కొత్త స్వచ్ఛ ఆటోల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఒప్పంద కార్మికుల కారుణ్య నియామకాల అంశంపై కూడా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మొత్తం 117 దరఖాస్తులు అందగా, వాటిలో 86 దరఖాస్తులను మంజూరు చేసినట్లు, మిగిలినవి నిబంధనల మేరకు




అర్హత లేకపోవడంతో తిరస్కరించినట్లు కలెక్టర్‌కు వివరించారు. వడ్డేపల్లి బండ్‌పై మ్యూజికల్ ఫౌంటెన్ ఏర్పాటు పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. నగరంలో మంచినీటి సరఫరా సమర్థవంతంగా కొనసాగేందుకు ఇంజనీరింగ్ అధికారులు నిత్యం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ధర్మసాగర్ 60 ఎంఎల్డీ నుంచి తగినంత రా వాటర్ సరఫరా అయ్యేలా మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే నల్లా కనెక్షన్ల రద్దు పెండెన్సీలను వెంటనే పరిశీలించి పూర్తి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నగరాభివృద్ధి, పారిశుధ్యం, ప్రజా సౌకర్యాల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, ప్రతి పనిని నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా అధికారులు కట్టుదిట్టంగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజా రెడ్డి, సిటీ ప్లానర్ రవీంద్ర రాడేకర్, సీహెచ్‌వో రమేష్, ఈఈలు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# పవిత్ర హజ్ యాత్ర వెళ్తున్న యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపిన.

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పవిత్ర హజ్ యాత్రను పురస్కరించుకొని నేడు హైదరాబాదు నుండి ఆధ్యాత్మిక యాత్ర కు బయలుదేరుతున్న హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు తెలంగాణ హజ్ హౌస్ నుండి బయలుదేరి శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకోవడం జరుగుతుంది అక్కడ నుండి ప్రత్యేక విమానంలో మక్కా మదీనాకు చేరుకుంటారు ఈనెల 27న రపవిత్ర హజ్ యాత్రను పురస్కరించుకొని నేడు హైదరాబాదు నుండి ఆధ్యాత్మిక యాత్ర కు బయలుదేరుతున్న హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలుపుతూ వారు తెలంగాణ హజ్ హౌస్ నుండి బయలుదేరి శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుకోవడం జరుగుతుంది అక్కడ నుండి ప్రత్యేక విమానంలో మక్కా మదీనాకు చేరుకుంటారు ఈనెల 27న హజ్ యాత్ర జరిగే సందర్భంగా వారందరికీ తెలంగాణ గవర్నమెంట్ తరపున శుభాకాంక్షలు చెబుతూ రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయవలసిందిగా కోరడం జరిగినది హజ్ యాత్రికులకు అవకాశం కల్పించిన అల్లాను భార తదేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మరి ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు వారికోసం ప్రత్యేకమైన ప్రార్థనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కై అ అల్లాను చేయవలసిందిగా అజ్ యాత్రికులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ కోరడం జరిగినదిజయాత్ర జరిగిన సందర్భంగా వారందరికీ తెలంగాణ గవర్నమెంట్ తరపున శుభాకాంక్షలు చెబుతూ రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేయవలసిందిగా కోరడం జరిగినది హజ్ యాత్రికులకు అవకాశం కల్పించిన అల్లాను భార తదేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ మరి ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హజ్ యాత్రికులకు ఎన్నో సదుపాయాలు ఏర్పాటు చేసినందుకు వారికోసం ప్రత్యేకమైన ప్రార్థనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కై అ అల్లాను చేయవలసిందిగా అజ్ యాత్రికులకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ అయూబ్ కోరడం జరిగినది




# శ్రీ రంగనాథ స్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మేడం , మాజీ ఏమ్మెల్సీ కొండా మురళిధర్ రావు ఆదేశాల మేరకు శ్రీయుత దేవాదాయ ఉప కమీషనర్ శ్రీ రాముల సునీత మేడం ఉత్తర్వుల మేరకు ఈరోజు దేవాలయ జు.రా. చీ. వెంకట్రావ్ దేవాదాయ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ద్వార ధర్మ కర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ ధర్మకర్తలుగా గోషికొండ శకుంతల సుధాకర్, నీలం అరుణ శ్రీనివాస్, పల్లకొండ రాజమణి రమేష్, మెడికుర్తి లోకేష్ , పిట్టల కోటి, ఆలయ పురోహితుడు ఆరుట్ల కృష్ణమచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. తదుపరి ఆలయ ధర్మకర్తలందరు ఏకగ్రీవంగా ఆలయ చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గా నన్ను గుర్తుంచి నాకు ఈ అవకాశం కల్పించిన మేడం కొండా సురేఖకి, మాజీ ఏమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సార్ కి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు గోపాల నవీన్ రాజ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యాక్రమం లో కాంగ్రెస్ నాయకులు, కొండా అభిమానులు ,కాంగ్రెస్ కార్యకర్తలు, దేవాదాయ శాఖ అధికారులు భక్తులు పాల్గొన్నారు.



# పకడ్బందీగా జనగణన సర్వే నిర్వహించాలి..






## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త మే: 19

అశ్వాపురం మండలంలో మంగళవారం జిల్లా కలెక్టర్ అంకిత్ పలు కార్యక్రమాలను ఆకస్మికంగా పరిశీలించారు. మల్లెలమడుగు గ్రామంలో నిర్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ఇంటింటి సర్వే ప్రక్రియను పరిశీలించిన అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రం, సీతారాంపురంలోని శివసాయి రైస్ మిల్‌ను తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. భద్రాచలం సబ్ కలెక్టర్ మృణల్ శ్రేష్ఠ కూడా కలెక్టర్ వెంట పాల్గొన్నారు. మల్లెల మడుగు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లతో కలెక్టర్ మాట్లాడి, వివరాల నమోదు విధానం, డేటా సేకరణ ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశంలో జరుగుతున్న 16వ జనగణన ఇదేనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిర్వహిస్తున్న తొలి జనగణన కావడం విశేషమన్నారు. ఈసారి తొలిసారిగా పూర్తిస్థాయిలో డిజిటల్ విధానంలో సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. జనగణనలో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఒక్కో కుటుంబానికి సంబంధించిన వివరాలను సుమారు ఐదు నిమిషాల్లోనే నమోదు చేయవచ్చని కలెక్టర్ వివరించారు. ఎన్యూమరేటర్ల ఐడీ కార్డులపై ఉన్న క్యూ ఆర్ (ఝ=) కోడ్‌ను స్కాన్ చేస్తే వారి పూర్తి వివరాలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు అధికారిక సిబ్బందికి సహకరించి ఖచ్చితమైన సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. సమాచార సేకరణలో ఎలాంటి లోపాలు ఉండకూడదని, ప్రతి ఇంటిని కవర్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం మొండికుంట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లు, రైతులకు అందుతున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిన్నటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, ప్రస్తుతం ఉన్న నిల్వలు, రైతుల నుంచి ధాన్యం రాక పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా సమీక్షించారు. ప్రస్తుతం కేంద్రంలో 5,550 ధాన్యం బ్యాగులు నిల్వలో ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. కొనుగోలు కేంద్రానికి మ్యాపింగ్ చేసిన రైస్ మిల్లుల వివరాలు, ధాన్యం తరలింపు ప్రక్రియ, లోడింగ్--అన్‌లోడింగ్ పరిస్థితులు, లారీల లభ్యత తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. రైతులు ధాన్యం తీసుకొచ్చిన వెంటనే తూకం, రికార్డు నమోదు, నిల్వ, రవాణా వంటి ప్రక్రియలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా ధాన్యం పేరుకుపోకుండా మిల్లులకు సకాలంలో తరలించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ధాన్యం నాణ్యతను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ తేమ శాతం, శుభ్రత, నిల్వ విధానం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల మేరకు పారదర్శకంగా కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో పనిచేస్తున్న హమాలీలతో కలెక్టర్ మాట్లాడారు. బీహార్ రాష్ట్రం నుంచి వచ్చిన హమాలీల పని పరిస్థితులు, వసతి, తాగునీరు, ఆహారం తదితర సౌకర్యాలపై ఆరా తీశారు. వారికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను జిల్లా కలెక్టర్ అంకిత్ ఆవిష్కరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, పంటల నిర్వహణ, దిగుబడి పెంపు, సాంకేతిక సూచనలు గ్రామ స్థాయిలో అందించేలా కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ ఆధునిక సాగు విధానాలను అవలంబించాలని కలెక్టర్ అన్నారు. అనంతరం అశ్వాపురం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్న శివసాయి రైస్ మిల్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లులో ధాన్యం నిల్వలు, మిల్లింగ్ సామర్థ్యం, స్టాక్ వివరాలు, మిల్లింగ్ ప్రక్రియపై మిల్ యాజమాన్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం రైస్ మిల్లులో సుమారు 6,000 క్వింటాళ్ల ధాన్యం నిల్వలో ఉన్నట్లు మిల్ సిబ్బంది వివరించింది. మిల్లులో ధాన్యం నిల్వ విధానం, భద్రతా చర్యలు, రికార్డు నిర్వహణ, తరలింపు ప్రక్రియలను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం మిల్లింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. రైతులు అమ్మిన ధాన్యం వేగంగా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, నిల్వలు పేరుకుపోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. రైతులు కేంద్రాలకు తీసుకొచ్చే ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా కొనుగోలు చేసి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో సర్పంచ్ మర్రి సంధ్యారెడ్డి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, తాసిల్దార్ సూర్యప్రకాష్, వ్యవసాయ శాఖ ఏడి తాతారావు, ఏఎస్ఓ రాజ్యలక్ష్మి, ఆర్ఐ లీలావతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండు వేసవిలో మానవత్వం చాటుతున్న నీలాయపల్లి గ్రామపంచాయతీ

## నిర్విరామంగా మజ్జిగ పంపిణీ -- వివాహ వార్షికోత్సవాన్ని సేవా కార్యక్రమంగా మార్చిన కుటుంబం

నీలగిరి వార్త :తాండూర్

మండు ఎండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నీలాయపల్లి గ్రామ పంచాయతీ చేపట్టిన చలివేంద్రం కార్యక్రమం గ్రామంలో ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతిరోజూ చల్లని నీటితో పాటు మజ్జిగ పంపిణీ చేస్తూ ప్రయా ణికులు, గ్రామ ప్రజలకు ఊరటనిస్తోంది. గ్రామపంచాయతీ ఆధ్వ ర్యంలో కొనసాగుతున్న ఈ సేవా కార్యక్రమానికి రోజురోజుకూ విశేష స్పందన లభిస్తోంది. ప్రతి రోజులాగే ఈ రోజు కూడా మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీమతి -- శ్రీ ఎల్దండి సరళ కుమార్ దంపతుల 30వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరిం చుకుని వారి కుమారుడు సాయి తేజ స్వయంగా మజ్జిగ పంపిణీ చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబ వేడుకను సేవా కార్యక్రమంగా నిర్వహించడం పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా సర్పంచ్ పోలవేని తిరుపతి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ నిర్వహిస్తున్న మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో అనేక మంది సహకరిస్తుండటంతో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. సహకరిస్తున్న ప్రతి దాతకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపెల్లి సతీష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్, దాత ఎల్దండి సరళ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు, సిబ్బంది, ప్రయాణికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి వివేకే ను కలిసిన మార్కెట్ కమిటీ. చైర్ పర్సన్ కీర్తన రెడ్డి.

తూప్రాన్ న్ మే 19 నీలగిరి వార్త

మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ ను కలిసిన తూప్రాన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ కీర్తన విట్టల్ రెడ్డి నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం మంగళవారం హైదరాబాదులోని జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ఇంటి ఇంటిలో మర్యాదపూర్వం కలవడం జరిగింది మంత్ర వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ పాలకవర్గంధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు రైతులకు ఎలాంటి సమస్య ఉన్న పరిష్కార మార్గాన్ని చూపించాలని లారీలు అమాలి లు కొరతను పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గంగుమళ్ల ఎలక్షన్ రెడ్డి సర్పంచ్ ల ఫోరం జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మామిళ్ళ కృష్ణ ముదిరాజ్, ఉమ్మడి మండలాలకు చెందిన కాంగ్రెస్ సర్పంచులు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి ఆంజనేయులు గౌడ్ లక్ష్మణ్ నాగరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# 1855 రోజులుగా పేదలకు అన్నార్తులకు అన్నదానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## అన్నదానంతో పాటు వాటర్ బాటిల్స్ పంపిణీ..మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1855 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం రోజున లక్ష్మీ గణపతి, రాజన్న భేమేశ్వర ఆలయం వద్ద 50 మంది అన్నార్తులకు పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటిఅన్నదాతలుగా చిన్నారి చిలుక శ్రీనిత్య పుట్టినరోజు సందర్భంగా వీరి అమ్మా నాన్న చిలుక దేవదాస్ కావ్య దంపతులు శాశ్వత అన్నదాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని, పుట్టిన, పెళ్ళిరోజు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట అన్నదానం చేయలనుకునే దాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్ట్ నంబరు 92469 39388 కు సంప్రదించాలని ట్రస్టు నిర్వా హకులు మధు మహేష్ కోరారు. నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ పొలాస రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.















# కామారెడ్డి లో నీటి ఎద్దడిని తీర్చిన అపర భగీరథుడు మహమ్మద్ అలీ షబ్బీర్

## ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మున్సిపల్ చైర్ పర్సన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం కామారెడ్డి నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళినా, వర్షాకాలం మినహా మిగిలిన అన్ని కాలాల్లోనూ,ముఖ్యంగా ఎండాకాలంలో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడేది.ఆ రోజుల్లో ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలిపేవారు.

అప్పట్లో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి హయాంలో మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ,ఈ నీటి సమస్యను శాశ్వతంగా తీర్చడమే ధ్యేయంగా ఒక తపస్సులా పనిచేశారు.

అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ని ఒప్పించి, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి కామారెడ్డికి గోదావరి జలాలను తెప్పించడానికి ఆయన ఒక పెద్ద యజ్ఞమే చేశారు.దాదాపు 110 కిలోమీటర్ల దూరం నుండి పైపులైన్లు వేయించి,మల్లన్న గుట్ట వద్ద ఫిల్టర్ బెడ్ ఏర్పాటు చేసి గ్రామాలకు తాగునీరు అందించారు. తద్వారా దాదాపు పదేళ్ల పాటు కామారెడ్డి ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా చేశారు. కానీ ప్రజల అవసరాల దృష్ట నీటి కొరత ఏర్పడుతూ వస్తున్నది.అభివృద్ధి లో భాగంగా నూతన పైప్‌లైన్ల ఏర్పాటులో ఎదురైన అటవీ (ఫారెస్ట్), ఆర్ అండ్ బి శాఖల అనుమతుల ఆటంకాలను స్వయంగా చొరవ తీసుకుని తొలగించారు. ప్రస్తుతం ఈ పైప్‌లైన్ పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే,గత ప్రభుత్వ హయాంలో కామారెడ్డి పట్టణానికి వచ్చిన కేవలం 4 ఎంఎల్ డి నీటి సరఫరాను,ఏకంగా 19 ఎంఎల్ డి కి పెంచే మహా యజ్ఞం విజయవంతం కానుంది. ఈ వేసవికాలం ప్రారంభం కాగానే షబ్బీర్ అలీ ప్రతిరోజూ అధికారులతో సమీక్షలు జరుపుతూ, కామారెడ్డి పట్టణానికి రోజుకు 8 నుండి 10 ఎంఎల్ డి నీటిని అందించడానికి ముందస్తు కసరత్తు చేశారు.గత 10 సంవత్సరాలుగా వేసవి వస్తే కామారెడ్డిలోని ప్రతి వార్డులోనూ వాటర్ ట్యాంకర్లు దర్శనమిచ్చేవి. కానీ, షబ్బీర్ అలీ పట్టుదల, నిరంతర కృషి వల్ల నేడు పట్టణంలో ఎక్కడా వాటర్ ట్యాంకర్ల అవసరం లేకుండా,నల్లా ద్వారానే పుష్కలంగా తాగునీరు అందుతోంది. ప్రజల దాహార్తిని తీరుస్తూ,వారి కష్టాలను దూరం చేసిన మహమ్మద్ అలీ షబ్బీర్ కి కామారెడ్డి ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.మనకు ప్రస్తుతానికి 10 వాటర్ ట్యాంక్ లు వున్నాయి,అమృత్ 2.0 పథకంలో బాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో ప్రభుత్వ సలహాధారు షబ్బీర్ అలీ సహకారంతో 9 వాటర్ ట్యాంక్ లు మంజూరు అయ్యాయి.11.89 కోట్ల వ్యయంతో నిర్మాణం అవుతున్న ట్యాంక్ లు పూర్తయితే పట్టణానికి 19 ఎంఎల్ డి నీటి సరఫరాతో సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుంది.కామారెడ్డి పట్టణానికి 19ఎంఎల్ డి నీటి సౌకర్యమే లక్ష్యంగా కృషి చేసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి కామారెడ్డి పట్టణ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పర్వతాలు,డీఈ హన్మంతరావు,ఏఈ వినోద్,కౌన్సిలర్లు వాజీద్, జావేద్,అంజాద్,బబ్లు,కాళ్ళ గణేష్,కళ్లెం సత్యం, అన్వర్,లడ్డు,సిద్ధిక్,యూనస్, చిట్టిబాబు,భూపతిపట్టణ అధ్యక్షులు సందీప్,గాజీ,గంప ప్రసాద్,సురేష్ మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బంది, మిషన్ భగీరత సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# వేములవాడలో వృద్ధురాలికి అండగా నిలిచిన 'మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## అమ్మ అనాథ శరణాలయానికి తరలింపు

వేములవాడ క్షేత్రంలో ఓ వృద్ధురాలికి స్థానిక పోలీసులు, మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మానవత్వంతో అండగా నిలిచారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ ప్రాంతానికి చెందిన 55 ఏళ్ల జంబుక రాజలింగు అనే మహిళ వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ పరిసరాల్లో దిక్కుతోచని స్థితిలో ఏడుస్తూ కూర్చుని ఉంది. అక్కడే విధి నిర్వహణలో ఉన్న హోంగార్డు పద్మ ఆ వృద్ధురాలిని గమనించి, ఆమె వద్దకు వెళ్లి ఆప్యాయంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆవిడకు ఆశ్రయం కల్పించాల్సిన అవసరం ఉందని గుర్తించిన హోంగార్డు పద్మ, వెంటనే ఈ విషయాన్ని 'మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్' ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ట్రస్ట్ నిర్వాహకులు మధు, మహేష్ వెంటనే అక్కడికి చేరుకుని వృద్ధురాలిని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) శ్రీనివాస్ సమక్షంలో పూర్తి వివరాలను నమోదు చేసి, వారి అనుమతితో వృద్ధురాలిని సురక్షితంగా ఓబులాపురంలోని 'అమ్మ అనాథ శరణాలయానికి' తరలించారు.




# భువన్ సర్వేతో బయటపడ్డ కామారెడ్డి ఆస్తిపన్ను బకాయిలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పురపాలక సంఘంలో ఆస్తిపన్ను వసూళ్లలో భారీగా లోటుపాట్లు బయటపడ్డాయని మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి వెల్లడించారు. భువన్ సర్వే ప్రకారం ఏకంగా 5,617 అసెస్మెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు? తెలిపారు.

కామారెడ్డి పురపాలక సంఘంలో ఆస్తిపన్ను వసూళ్లలో భారీగా లోటుపాట్లు బయటపడ్డాయని మున్సిపల్ ఛైర్?పర్సన్? ఇప్ప ఉమారాణి వెల్లడించారు. భువన్ సర్వే ప్రకారం ఏకంగా 5617 అసెస్మెంట్లు పెండింగ్‌లో ఉన్నట్లు ఆమె తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం మే నెల 2న విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం నిర్వహించిన భువన్ సర్వేలో ఈ వివరాలు వెలుగుచూశాయని ఛైర్?పర్సన్? తెలిపారు. 2021-22, 2022-23లలో భువన్ యాప్ ద్వారా రూ.1.04 కోట్ల ట్యాక్స్ వసూలు చేసినట్లు వివరించారు. పట్టణంలో ఇంటి నెంబర్లు లేని ఇళ్లు సుమారు 480 వరకు ఉన్నట్లు వార్డు అధికారులు గుర్తించారని, అలాంటి ఇంటి యజమానులకు డాక్యుమెంట్లు, పర్మిషన్ కాపీ, ఇంటి ఫొటో సమర్పించాలన్నారు. 2024-25, 2025-26లో కొత్తగా రిజిస్ట్రేషన్ అయిన 1,140 ఇళ్లకు నెంబర్లు కేటాయించినట్లు చెప్పారు. 2022-25, 2025-26 మధ్య కాలంలో అండర్ అసెస్ ద్వారా 3,921 ఇళ్లను గుర్తించి రూ.2.80 కోట్ల వరకు పన్ను పెంపుదల చేసినట్లు వెల్లడించారు.2007 గెజిట్ రిజిస్టర్ ప్రకారం పట్టణాన్ని జోన్-1, 2, 3, 4లుగా విభజించి కమర్షియల్ ట్యాక్స్ విస్తరించనున్నట్లు తెలిపారు. పెండింగ్ అసెస్మెంట్లను సకాలంలో పూర్తి చేయాలని వార్డు అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అండర్? అసెస్?డ్?, అన్? అసెస్?డ్? ఇళ్ల వివరాల కోసం భువన్ యాప్ ద్వారా వార్డు అధికారులు వచ్చినప్పుడు ప్రజలు సరైన కొలతలు, డాక్యుమెంట్లు అందించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆమె కోరారు. భువన్ సర్వే తర్వాత మొత్తం రూ.3.84 కోట్ల మేర ఆస్తిపన్ను పెంపుదల జరిగినట్లు ఛైర్?పర్సన్? స్పష్టం చేశారు.



# గుర్తు తెలియని మహిళ మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తేదీ 18 మే 2026 రాత్రి అందాజ 10 గంటల సమయంలో ఒక గుర్తు తెలియని మహిళ ప్లాట్ఫారం వన్ సిమెంటు బల్లపై వయసు అందా జ 25 నుంచి 30 సంవత్సరములు ఒక మహిళ సిమెంట్ బల్లపై పడుకొని ఏదో అనారోగ్యంతో మరణించినట్లు పైకి కనబడుచున్నది మహిళా శవాన్ని పరిశీలించి చూడగా ఈమె ఉంటిపై పంజాబీ డ్రెస్ పాయింట్ ఫుల్ బ్లూ కలర్ టాపు వచ్చి బ్లూ అండ్ వైట్ చెక్స్ ఉన్నవి టాప్ పైన బ్లూ కలర్ షర్టు ధరించినది రెడ్ కలర్ చున్నీ కలదు భిక్షాటన చేస్తూ జీవించుచున్నట్లు కనబడుచున్నది ఈమె వద్ద ఎలాంటి ఐడి ప్రూఫ్స్ గానీ లభించలేదు ఈమె శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి కామారెడ్డి మార్చురి రూములో ఫ్రీజరిలో భద్రపరచడమైనది తదుపరి చర్య కొరకై
ఇట్లు సాదు లింబాద్రిరైల్వే ఎస్సై ఆఫ్ పోలీస్ కామారెడ్డి సెల్ ఫోన్ నెంబర్ 87 126 58 614 గల నెంబర్ కు తెలియపరచగలరు.



# కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టే ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంంటి రామస్వామి లను సన్మానించిన ప్రభుత్వ విప్‌రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నివాసంలో మంగళవారం రోజున జరిగిన సమావేశంలో నూతనగా ఎన్నికైన చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన గొట్టే ప్రభాకర్ కు మరియు మాజీ అధ్యక్షులు చింతపంటి రామస్వామి లకు సన్మానం నిర్వహించారు మరియు చందుర్తి మాజీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామికి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామకం అయినందున ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు ఇచట చందుర్తి మండల కాంగ్రెస్ సర్పంచులు అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు చందుర్తి పులి సత్యం ఆసిరెడ్డిపల్లి బుజ్జ మల్లేశం బండపల్లి సర్పంచ్ కటకం మల్లేశం మరిగడ్డ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాస్ రెడ్డి సనుగుల సర్పంచ్ బొడిగె లావణ్య అనిల్ కట్ట లింగంపేట సర్పంచ్ రమేష్ కిష్టంపేట సర్పంచ్ దేవరాజు మరియు గ్రామ శాఖ అధ్యక్షులు ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





